## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.

APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు | సంపుటి : 02 సంచిక : 250 బుధవారం 20- 05 - 2026 పేజీలు : 4 వెల. 2/-


## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు
కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349

# కీలక నిర్ణయం..



**అమరావతి, మే 19 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ మోడల్ స్కూల్స్‌లో కాంట్రాక్ట్ సిబ్బంది సేవలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పొడిగించింది. 123 మంది ఫిజికల్ డైరెక్టర్లు, 120 మంది కంప్యూటర్ టీచర్ల సేవలను పునరుద్ధరించింది. 2026 జూన్ 1వ తేదీ నుంచి 2027 ఏప్రిల్ 30వ తేదీ వరకు 11 నెలల పాటు సేవలకు అనుమతి ఇచ్చింది. అకడమిక్ ఇయర్ 2026–27 కోసం కాంట్రాక్ట్ సిబ్బందికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఒక నెల విరామంతో సేవల కొనసాగింపునకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాల విద్యాశాఖ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జీఓ ఆర్టీ నంబర్–51ను స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ విడుదల చేసింది. ఈ మేరకు ఫైనాన్స్ శాఖ అనుమతితో ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.





## క్రైం కౌంటర్ కౌంటర్ ఎడిటర్ కె వి ప్రసాద్ కు పితృవియోగం.!

### - తండ్రి లేని లోటుతో కుటుంబంలో తీవ్ర విషాదం

### - నాగయ్య మృతితో (క్రైం కౌంటర్ పత్రిక)జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతి

**ఏపీ,పల్నాడు,మే 18(క్రైం కౌంటర్ డెస్క్):** ప్రముఖ తెలుగు దినపత్రిక క్రైం కౌంటర్ ఎడిటర్ కేవీ ప్రసాద్ గారి తండ్రి కే.నాగయ్య గారు మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే పలువురు జర్నలిస్టులు, క్రైం కౌంటర్ ప్రతినిధులు, స్నేహితులు ఆయన నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నాగయ్య గారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన వారు, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని భగవంతుణ్ణి వేడుకుంటూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### కుల మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు

## ఆ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది



**కృష్ణాజిల్లా,(మచిలీపట్నం) మే 19 క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో దళితులపై జరిగిన దాడులు మర్చిపోలేనివని చెప్పుకొచ్చారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన దళితుడు సుబ్రహ్మణ్యం నాల్గోవర్ధంతి మచిలీపట్నం బలరాముని పేటలోని ఎస్సీ కాలనీలో జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నాయకులు, కాలనీలోని దళిత ప్రముకులతో మంత్రి కొల్లు రవీంద్ర సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

డా. సుధాకర్‌ని పిచ్చోడిని చేసి చంపేశారు..

2లో



2లో

## జగన్‌పై షర్మిల సెటైర్లు

### ఆస్పత్రులకు భారీగా

## నిధుల విడుదల



**అమరావతి, మే 19 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు అనుబంధ ఆస్పత్రులకు రూ.919.13 కోట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటన విడుదల చేశారు. బకాయి ల చెల్లింపుల హామీని కూటమి ప్రభుత్వం

2లో

# పాపం పాకిస్థాన్..



**మే 19 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** గతేడాది భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు ప్రతిస్పందనగా తాము 'బునియాన్ ఉల్ మర్సూస్' ఆపరేషన్ చేపట్టామని పాకిస్థాన్ సైనికాధికారి ఒకరు పేర్కొన్నారు. భారత్‌లోని 'రాజౌరి ఎయిర్‌బేస్', 'మామున్ ఎయిర్‌బేస్'లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశామని ఆయన ప్రకటించారు. అయితే అసలు ఆ పేర్లతో భారత వైమానిక దళానికి ఎలాంటి ఎయిర్‌బేస్‌లు లేకపోవడం గమనార్హం రాజౌరి అనేది జమ్మూ కశ్మీర్‌లోని ఒక జిల్లా. అక్కడ భారత వైమానిక దళానికి ఎలాంటి యాక్టివ్ ఎయిర్‌బేస్ లేదు అలాగే మామున్ అనేది పంజాబ్‌లోని పఠాన్‌కోట్ సమీప సైనిక కంటోన్మెంట్ ప్రాంతం. అక్కడ కూడా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు ఎయిర్‌బేస్ లేదు. ఆ విషయం తెలుసుకోకుండా పాక్ అధికారి అబద్ధాలు చెప్పడం సోషల్ మీడియాలో విమర్శలకు తావిస్తోంది.

2లో

# వైసీపీకి షాక్..



**విజయనగరం, మే 19 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయనగరం నగర రాజకీయాల్లో ఊహించని రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. స్థానిక తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నింపుతూ.. నగరంలోని 4వ డివిజన్‌కు చెందిన సుమారు 200 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబాలు అధికారికంగా టీడీపీ గూటికి చేరాయి. ఈ భారీ వలసలు స్థానిక రాజకీయ వర్గాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. పార్టీ మారిన నాయకులకు, కార్యకర్తలకు విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన సభ్యులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ

2లో



## దేశవ్యాప్తంగా '10శాతం' నూకల బియ్యం

**న్యూఢిల్లీ, మే 19 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని మంత్రి నాదెండ్ల మనోహర్ ఢిల్లీలో కలిసి ముఖ్యమైన అంశాలపై చర్చించారు. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ), కేంద్ర ప్రజా పంపిణీ వ్యవస్థ, ఆహార శాఖ ఉన్నతాధికారులతో కూడా ఏపీ

2లో

గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## ఆస్పత్రులకు భారీగా నిధుల విడుదల

నిలబెట్టుకుందని స్పష్టం చేశారు. ట్రై-పార్టీ బిల్ డిస్కౌంటింగ్ విధానంలో నిధులు విడుదల చేసినట్లు వివరించారు. 785 ప్రైవేట్ ఆస్పత్రులు బిల్ డిస్కౌంటింగ్‌కు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఆస్పత్రుల ఖాతాలకు ఇప్పటికే రూ.919.13 కోట్ల జమ చేశామని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ మేరకు ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు సీఈఓ చక్రధరబాబు.. మంత్రికి నివేదిక అందజేశారు. ఆస్పత్రుల విజ్ఞప్తి మేరకు వేగంగా బకాయిలు చెల్లించామని అన్నారు. ఏపీ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేశారని తెలిపారు. ట్రస్టు - ఆస్పత్రులు - పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ మధ్య ఒప్పందాలు జరిగాయని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేట్ ఆస్పత్రులకు మొత్తం రూ.5,556 కోట్లు చెల్లించామని తెలిపారు. అదనంగా మరో రూ.919.13 కోట్లు విడుదల చేశామని అన్నారు. ఆరోగ్య సేవల బలోపేతానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

## జగన్‌పై షర్మిల సెటైర్లు

**విజయవాడ, మే 19 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపైకాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు జగన్ తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. విజయవాడ వేదికగా షర్మిల మీడియాతో మాట్లాడారు. నేటికి వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై ప్రజలకు అపారమైన అభిమానం, ప్రేమ ఉన్నాయని వ్యాఖ్యానించారు. భూతద్దం పెట్టి వెతికినా వైఎస్ లాంటి వారు పుట్టరని చెప్పుకొచ్చారు. వైఎస్ పేరు చెప్పుకుని జగన్ ఒక్క ఛాన్స్ అంటూ పాదయాత్ర చేశారని షర్మిల అన్నారు. ఆయన సీఎం అయ్యాక స్విచ్‌లు నొక్కడం తప్ప చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కేవలం స్విచ్‌లు నొక్కితే మళ్లీ మళ్లీ సీఎంలు అవరనేది కొంతమంది తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ మధ్య నాయకులు సీఎం అవగానే ఎంపీ, ఎమ్మెల్యేలకు కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. వైఎస్సార్ రెండోసారి సీఎం అయ్యాక ప్రజల వద్దకు వెళ్లాలని నిర్ణయించారని.. ఈ క్రమంలో రచ్చబండకు వెళ్తుండగా చనిపోయారని ప్రస్తావించారు.తండ్రి ఆశయాలను సాధిస్తామని చెప్పి.. ఓట్లు వేయించుకున్న వారు.. ఆ తర్వాత ఆయన ఆశయాలనే నాశనం చేశారని షర్మిల దుయ్యబట్టారు. నిన్న సిగ్గులేకుండా వైసీపీ నేతలు ధర్నాలు చేశారని సెటైర్లు గుప్పించారు. వాళ్ల ప్రభుత్వంలో భారాలు మోపిన విషయాలు మరిచారా..? అని ప్రశ్నించారు. జగన్ సీఎం అయ్యాక కూడా ప్రధాని మోదీ చెప్పినట్లుగా తల ఆడించారని విమర్శించారు. బీజేపీతో జగన్ అక్రమ పొత్తు పెట్టుకున్నారని షర్మిల ఎద్దేవా చేశారు.

## పాపం పాకిస్థాన్..

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్‌లోని రాజౌరీ, మమూన్ ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయని సదరు పాక్ అధికారి తెలిపారు దాంతో తాము ఫతా-1 క్షిపణులతో ఆ రెండు ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేశామని పేర్కొన్నారు. అయితే భారత్‌లో అలాంటి ఎయిర్‌బేస్‌లే లేకపోవడంతో ఆ పాక్ అధికారిపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరుగుతోంది.

## దేశవ్యాప్తంగా '10శాతం' నూకల బియ్యం

మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా 'ప్రజా పంపిణీ వ్యవస్థ' ద్వారా సరఫరా చేసే బియ్యంలో '10 శాతం' నూకల (బ్రోకెన్ రైస్) విధానానికి కేంద్రం అంగీకారం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో విజయవంతంగా అమలు చేసిన 10 శాతం నూకల పైలట్ ప్రాజెక్ట్‌ను కేంద్ర ఉన్నతాధికారులతో సమగ్రంగా చర్చించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు ప్రజలకు అత్యంత నాణ్యమైన బియ్యం సరఫరా చేయడమే లక్ష్యంగా ఈ విధానానికి కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి దేశవ్యాప్తంగా 10 శాతం నూకల విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అమలవుతున్న 25 శాతం నూకల విధానానికి బదులుగా 10 శాతం నూకల విధానం అమలు చేయడం ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన బియ్యం సరఫరా అవుతుందని తెలిపారు. బియ్యం పంపిణీ సక్రమంగా, సద్వినియోగం అయ్యేలా చూడటమే ప్రధాన లక్ష్యంగా ఏపీలో ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేశామన్నారు. ఏపీ స్ఫూర్తిగా నిలిచి దేశవ్యాప్తంగా ఈ విధానం అమలు కావడం సంతోషంగా ఉందని అన్నారు.

ఏపీలో వచ్చే ఖరీఫ్ పంట సన్నద్ధతపైనా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో చర్చించినట్లు మంత్రి చెప్పారు. పౌరసరఫరాల విభాగం ద్వారా బయటకు వెళ్లే ప్రతి బియ్యం బస్తాను గుర్తించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ రబీ సీజన్‌లో ఏపీ నుంచి పెద్ద మొత్తంలో ఉప్పుడు బియ్యం(బాయిల్డ్ రైస్) దిగుబడి అయిందన్నారు. దీనిలో భాగంగా 2 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరణకు కేంద్రం ఇప్పటికే అంగీకారం తెలిపిందని అన్నారు. మరో 2 లక్షల మెట్రిక్ టన్నుల ఉప్పుడు బియ్యం సేకరించేందుకు కూడా కేంద్రం అంగీకరించినట్లు చెప్పారు. రక్షణ దళాలకు చెందిన అన్ని 'స్టోర్స్'లో అరకు కాఫీ లభించేలా చర్యలు తీసుకుంటామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

## కుల మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ఆ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది

జగన్ హయాంలో ఒక్క దళితులనే కాదని.. బీసీలు, మైనార్టీలు కూడా పెద్దఎత్తున దాడులకు గురయ్యారని మంత్రి కొల్లు రవీంద్ర ప్రస్తావించారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దగ్గర డ్రైవర్‌గా పనిచేసిన దళితుడు సుబ్రహ్మణ్యంను డోర్ డెలివరీ చేశారని ధ్వజమెత్తారు. నాడు ఆ కేసును తారుమారు చేసేందుకు జగన్ అనేక ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ కేసును నిష్పక్షపాతంగా విచారిస్తుంటే సాక్షులను ట్యాంపర్ చేసే ప్రయత్నాలు చేశారని చెప్పుకొచ్చారు. మాస్క్ అడిగిన పాపానికి డా. సుధాకర్‌ని పిచ్చోడిని చేసి చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ..

శాండ్‌లో అవినీతి జరుగుతోందని ప్రశ్నించిన ఓం ప్రకాష్‌ను ఉరివేసి చంపేశారని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని తెలిపారు. జగన్ హయాంలో హత్యకు గురైన బీసీ సోదరుడు తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించామని అన్నారు. నేడు మళ్లీ జగన్ కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహించారు. అధికారులకు కులాలు అంటగట్టి దూషిస్తున్నారని మండిపడ్డారు. రోడ్డు ప్రమాదంలో ఓ పాస్టర్ చనిపోతే రాజకీయం చేయాలని చూశారని... వీటన్నింటినీ ప్రజలు గమనించాలని కోరారు. అన్నివర్గాలు సంఘటితమై ముందుకు సాగాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

## వైసీపీకి షాక్..

కార్యక్రమాలకు ఆకర్షితులమయ్యామని, టీడీపీ సిద్ధాంతాలపై నమ్మకంతోనే తామంతా ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. చేరికల అనంతరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు కార్యకర్తలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. విజయనగరంలో టీడీపీ గ్రాఫ్‌ను మరింత పెంచేందుకు, పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల కష్టాలను తీర్చడమే తెలుగుదేశం పార్టీ ఏకైక లక్ష్యమని వ్యాఖ్యానించారు. నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తకూ, నాయకుడికీ పార్టీలో ఖచ్చితంగా తగిన గుర్తింపు, గౌరవం దక్కుతాయని హామీ ఇచ్చారు.విజయనగరం జిల్లాలో ఈ వలసలు రాబోయే రోజుల్లో స్థానిక రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చే అవకాశాలు ఉన్నాయి. స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టీడీపీ ఇప్పటికే అన్ని డివిజన్లలో పార్టీ విస్తరణ కార్యక్రమాలను ముమ్మరం చేసింది. వైఎస్సార్‌సీపీకి గట్టి పట్టున్న డివిజన్ల నుంచి ఒకేసారి వందల సంఖ్యలో కుటుంబాలు టీడీపీలో చేరడంతో వైసీపీ మరింత బలహీనపడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాలు విజయనగరంలో టీడీపీని తిరుగులేని శక్తిగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

## మహిళలు, బాలల భద్రతే పోలీసుల ధ్యేయం



**పెద్దవడుగూరు మే 19 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మహిళలు, బాలల రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని కొట్టాలపల్లి, చిన్నవడుగూరు గ్రామాల్లో పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ, మహిళలపై జరిగే వేధింపుల నివారణకు, వారి భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని భరోసా ఇచ్చారు. ఆపద సమయంలో తక్షణ సహాయం కోసం ప్రభుత్వం అందిస్తున్న 'శక్తి యాప్', 'స్త్రీ రక్ష పోర్టల్' పనితీరును, వాటిని మొబైల్‌లో ఎలా ఉపయోగించాలో గ్రామస్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు.

ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా ప్రజలు వెంటనే డైల్ 100 లేదా 112 నంబర్లకు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని ఆయన కోరారు. అలాగే బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. నేటి యువత గంజాయి, ఇతర మత్తుపదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని హితవు పలికారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేసి నగదును కాపాడుకోవాలని ఎస్సై ఆంజనేయులు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారంపై అధికారులకు స్పెషల్ సి ఎస్. జి..జయలక్ష్మి దిశానిర్దేశం

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ప్రతినిధి : జి.ఎం.కె. గాంధీ)** --రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలంటే రెవెన్యూ రికార్డులను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయడం అత్యవసరమని సిసి ఎల్ ఏ స్పెషల్ సీఎస్ జయలక్ష్మి పేర్కొన్నారు. అమరావతి సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు.ప్రజలకు భూ సంబంధిత సేవలను పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. భూ రికార్డుల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ఉన్న పాత రికార్డులను సక్రమంగా పరిశీలించి,వాటిని డిజిటల్ రూపంలో భద్రపరచాలని ఆదేశించారు. 22-ఏ నిషేధిత జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, అర్హత కలిగిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించే విషయంలో ఆలస్యం చేయవద్దని సూచించారు.అలాగే వెబ్ల్యాండ్ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా భూ వివాదాలు తగ్గించేందుకు రెవెన్యూ శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించి ప్రజల ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.భూ రికార్డుల డిజిటలైజేషన్ పూర్తయితే అవినీతి, అక్రమాలు తగ్గి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని అభిప్రాయపడ్డారు.ఈ సమీక్ష సమావేశంలో పల్నాడు జిల్లా ఇన్ఛార్జ్ కలెక్టర్ సంజన సింహా పాల్గొన్నారు.



## డాక్టర్ షరీఫ్ ను సన్మానించిన... ఏపీ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి నాయకులు.





**తేదీ 19/05/2026. క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు.** క్రోసూరులో డాక్టర్ సయ్యద్ మహమ్మద్ షరీఫ్ ను ఈరోజు ఫ్యామిలీ డాక్టర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం వారి హాస్పిటల్ నందు శాలువా పూలదండ వేసి ఘనంగా సన్మానించిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర ఆనర్బల్ చైర్మన్ సేవారత్న గార్లపాటి దాసు పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలకా భాస్కరరావు పల్నాడు జిల్లా సెక్రెటరీ శిఖా తిమోతి. ఈ సందర్భంగా గార్లపాటి దాసు మాట్లాడుతూ క్రోసూరులో గత 40 సంవత్సరముల నుండి వైద్యం చేస్తూ మండలంలోని ప్రజలలో మన్ననలు పొందుతూ రాత్రులు ఏ టైం పేషెంట్లు వచ్చినా కూడా అత్యవసర చికిత్సలు చేసి పేషెంట్లకు ధైర్యం ఇవ్వడమే కాకుండా కరోనా టైములో కూడా పేషెంట్లు వచ్చిన భయపడకుండా వారికి అత్యవసర చికిత్స అందించి భయపడకు నేనున్నానని భరోసా ఇస్తూ పేషెంట్లు ఎవరైనా ఆసుపత్రికి రాలేక ఫోన్ చేస్తే వారి ఇళ్లకు వెళ్లి చికిత్స చేయడం క్రోసూరు మండలంలోని ప్రజలకు డాక్టర్ షరీఫ్ అంటే ఒక నమ్మకం కలిగించడమే కాకుండా వైద్య వృత్తికి వన్నె తెచ్చారని గార్లపాటి దాసు అన్నారు.

## కుల పెద్దల వేధింపులతో మహిళ ఆత్మహత్యాయత్నం



**వేటపాలెం మే 19 (క్రైమ్ కౌంటర్)** బాపట్ల జిల్లా వేటపాలెం మండలం దేశాయిపేట జీవరక్షనగరలో విషాద ఘటన చోటుచేసుకుంది. కుల పెద్దలు తీవ్రంగా అవమానించారనే మనస్థాపంతో యాటగిరి ఆదెమ్మ అనే మహిళ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు గమనించి వెంటనే ఆమెను రక్షించి చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.పోలేరమ్మ తిరునాళ్ల సందర్భంగా చందాలు వసూలు చేసే క్రమంలో కొందరు కుల పెద్దలు ఆదెమ్మ ఇంటికి వెళ్లినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఆదెమ్మతో వాగ్వాదానికి దిగిన వారు, ఆమెను ప్రాంతం నుంచి వెలివేస్తామని హెచ్చరించినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆదెమ్మ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తమ ప్రాంతంలో కుల పెద్దల ముసుగులో కొందరు చేస్తున్న వేధింపులపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ప్రస్తుతం ఆదెమ్మ చీరాల ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతోంది.



# కటికల నాగయ్యకు నివాళు లర్పించిన గార్లపాటి దాసు

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** ఉమ్మడి రాష్ట్రాల క్రైమ్ కౌంటర్ దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ పారిశ్రామికవేత్త కటికల వరప్రసాద్ తండ్రి నాగయ్య మంగళవారం స్వర్గస్తులయ్యారు . ఈ సందర్భంగా ఈ ఆయన భౌతికాయానికి నివాళులర్పించిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర ఆనర్బల్ చైర్మన్ గార్లపాటి దాసు, క్రైమ్ కౌంటర్ మేనేజింగ్ డైరెక్టర్ వరప్రసాద్, మరియు క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తదితరులు.

# డంపింగ్ యార్డును పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి. జి.ఎం.కె. గాంధీ):** నరసరావుపేట పట్టణంలోని డంపింగ్ యార్డును ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. యార్డులో పేరుకుపోయిన చెత్త నిల్వలు,అక్కడి పారిశుద్ధ్య పరిస్థితులను ఆయన స్వయంగా పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చెత్త నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల్లో దుర్వాసన, దోమల సమస్యలు తలెత్తకుండా తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో తరచూ శుభ్రపరిచే కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.అలాగే ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు.
పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# డిస్కంల సీఎండీలకు మంత్రి గొట్టిపాటి ఆదేశం



**మే 19 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** 'వ్యవసాయ కనెక్షన్ల మంజూరును వేగవంతం చేయాలి. పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ కనెక్షన్లను తక్షణం పరిష్కరించాలి' అని విద్యుత్తు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. విద్యుత్తు పంపిణీ సంస్థల(డిస్కంల) సీఎండీలతో సోమవారం మంత్రి టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు. 'లోవోల్టేజీ సమస్యలు లేకుండా చూసుకోవాలి. వేసవిలో ఎంత డిమాండ్ ఉన్నా విద్యుత్తు అంతరాయాలు ఉండటానికి వీల్లేదు. సాంకేతిక సమస్యలు తలెత్తి విద్యుత్తు కోత విధించాల్సి వస్తే ప్రజలకు ఆ సమాచారం ముందుగా తెలియజేయడంతోపాటు సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండి అలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్, ఆర్డీఎ?సఎస్ లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి' అని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.

# పుచ్చలపల్లి. సుందరయ్య వర్ధంతి సందర్భంగా కూలీలకు మజ్జిగ పంపిణీ





**పెద్దవడుగురు, మే 19 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** పెద్దవడుగురు మండలం క్రిష్టిపాడు గ్రామంలో మంగళవారం కామ్రేడ్,పుచ్చలపల్లి, సుందరయ్య 41వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల ప్రదేశంలో కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం మండల కార్యదర్శి దస్తగిరి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కృష్ణ, నారాయణ, రంగస్వామి, ఆదినారాయణ, సీఐటీయూ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో పేదలు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 1934లోనే నెల్లూరు జిల్లా అలగనిపాడులో కామ్రేడ్ లచ్చింపల్లి, సుందరయ్య వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించారని గుర్తుచేశారు.
వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం, కూలి రేట్ల పెంపు, భూమి పోరాటాలు చేయడంతో పాటు, అంటరానితనానికి వ్యతిరేకంగా సుందరయ్య ఎన్నో ఉద్యమాలు నడిపి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని వారు కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కార్మికులను, పేదలను సమీకరించి రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు కొనసాగిస్తామని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రంగస్వామి, ఆదినారాయణ, రైతు సంఘం నాయకులు సుధీర్ రెడ్డి, మస్తాన్, రంగప్ప, నాగిరెడ్డి, ఓబులప్పలతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా రైతులు, కూలీలు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు పార్క్‌లో రితీష్ జన్మదిన వేడుకలు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** పొట్టి శ్రీరాములు పార్క్ ఫ్రెండ్స్ అసోసియేషన్, కర్ర సాము శిక్షణ కేంద్రంలో మంగళవారం పట్టణానికి చెందిన జొన్నలగడ్డ రితీష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల వైద్యులు డాక్టర్ యెక్కల సుధాకర్ రావు, యెల్లినేడి వెంకటేశ్వరరావు (బీడీయర్) ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది, =ూా సత్తెనపల్లి సంఘ్ చాలక్ చలువాది చిన్న సత్యనారాయ బెంగళూరు నుంచి రితీష్ ను ఆశీర్వదించారు.
ఈ నేపథ్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు కోటగిరి పోతులూరయ్య మాట్లాడారు. పెన్షనర్ అసోసియేషన్ సత్తెనపల్లి అధ్యక్షులు జక్కుల లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య నాయకులు పెరుమాళ్ళ శివన్నారాయణ, ఏజిపి బత్తుల ఆదినారాయణ, న్యాయవాదులు పూజల వెంకట కోటయ్య, జొన్నలగడ్డ విజయ్ కుమార్, రాజవరపు శివనాగేశ్వరరావు,... గంగూరి వెంకట్రావ్, వర్తక వ్యాపారి త్రిపురమల్లు రవి, డాక్టర్ యెల్లినేడి రామారావు, దుడుకు కోటేశ్వరరావు, లింగిశెట్టి వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన ధరలపై టీడీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన గోపిరెడ్డి.

## అరవింద్ బాబు అనుచరులపై తీవ్ర ఆరోపణలు

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ)**పెట్రోల్,డీజిల్ ధరల విషయంలో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ కాలంలో రోడ్డు సెస్సు కోసం కేవలం ఒక్క రూపాయి మాత్రమే పెంచారని కానీ ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అదనంగా నాలుగు శాతం వ్యాట్ విధించి ప్రజలపై భారాన్ని మోపిందన్నారు. పెట్రోల్,డీజిల్ ధరల నియంత్రణ ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇంధన ధరలు తగ్గిస్తామని హామీలు ఇచ్చిన నాయకులు ఇప్పుడు కేంద్రంలో భాగస్వామ్యంగా ఉన్నప్పటికీ ఆ హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.రాష్ట్రంలో నేరాల పరిస్థితి ఆందోళనకరంగా మారిందని ఎన్ సి ఆర్ బి నివేదికల ప్రకారం మహిళలపై హత్యలు, అత్యాచారాల కేసుల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు.మానవ అక్రమ రవాణాలో రాష్ట్రం మూడో స్థానంలో ఉందని, సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాలు కూడా అధికంగా నమోదవుతున్నాయని ఆరోపించారు.వైసీపీ కార్యకర్తలు, నాయకులపై దాడులు జరుగుతున్నాయని, ముఖ్యంగా గురజాల, మాచర్ల ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు లక్ష్యంగా మారుతున్నాయని అన్నారు. దళితులపై దాడులు రోజురోజుకూ పెరుగుతున్నాయని విమర్శించారు.కరోనా సమయంలో ప్రజలకు సేవలందించిన విషయాన్ని గుర్తుచేస్తూ, నరసరావుపేటలో 200 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసి ఆక్సిజన్ సిలిండర్లు పంపిణీ చేయడంతో పాటు ప్రైవేట్ స్పెషలిస్టు డాక్టర్లతో వైద్యం అందించామని తెలిపారు.నరసరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనుచరుల ఆధ్వర్యంలో పేకాట శిబిరాలు,గంజాయి అమ్మకాలు,వ్యభిచార గృహాలు నడుస్తున్నాయని తీవ్ర ఆరోపణలు చేశారు.ఈ అంశాలపై పోలీసులు కూడా



దాడులు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు.డ్వాక్రా గ్రూపుల్లో భారీ అక్రమాలు జరిగాయని కలెక్టర్ స్థాయి నివేదికలు వచ్చినప్పటికీ రాజకీయ ఒత్తిళ్ల వల్ల కేసులు ముందుకు సాగడం లేదని ఆరోపించారు.ఫేక్ గ్రూపుల ద్వారా కోట్ల రూపాయల దందాలు జరుగుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పోలీస్ స్టేషన్లలో జరుగుతున్న కొన్ని పంచాయతీలు ప్రజలను అసహ్యానికి గురిచేస్తున్నాయని కొందరు విలేకరి ముసుగులో సెటిల్మెంట్లు, భూఆక్రమణలు, ఆసుపత్రుల్లో వసూళ్లు చేస్తున్నారని విమర్శించారు. లింగంగుంట్లలో సాయిబాబా గుడి పేరుతో స్థల ఆక్రమణకు యత్నించి రూ.20 లక్షలు డిమాండ్ చేశారని అధికారుల వద్ద నుంచి లంచాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.రాబోయే ఎన్నికల్లో పోటీ చేయాలంటే ముందుగా టికెట్ తెచ్చుకోండి అంటూ ఎమ్మెల్యే అరవింద్ బాబుపై డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు.

# ఆరెంజ్ తోటల రైతులకు నీటి ఖర్చులు: అచ్చెన్న



**మే 19 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాయలసీమలో పండ్ల తోటల రైతులు ఆర్థిక భారం భరించి నీటిని తరలించుకుంటున్న నేపథ్యంలో.. వారికి నీటి రవాణా ఖర్చు అందించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. అనంతపురం జిల్లాలో 37వేల హెక్టార్లలో స్వీట్ ఆరెంజ్ తోటలు ఉండగా, 2,260 హెక్టార్లకు సాగునీటి సమస్యను గుర్తించినట్లు సోమవారం మీడియాకు చెప్పారు. ప్రత్యేకంగా మూడు గ్రామాల్లోని 875 హెక్టార్లలో తీవ్ర నీటి కొరత ఉన్నందున రైతులు భారీ వ్యయంతో నీటిని తరలించి, తోటలను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. వారిని ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ప్రజల మధ్యే ఉంటా.. ప్రజల కోసమే పనిచేస్తా.

## వైసీపీ పార్టీ అవినీతి, దుర్మార్గాలకు నిలయం : ఎమ్మెల్యే అరవింద బాబు.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ప్రతినిధి. జి.ఎం.కె. గాంధీ)**–వైసీపీ పార్టీ అవినీతి,దుర్మార్గాలకు కేంద్రంగా మారిందని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం నరసరావుపేట ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి తగిన గుణపాఠం చెప్పినా ఆ పార్టీ నాయకత్వం ఇంకా మారలేదని అన్నారు.సొంత కుటుంబ సభ్యులపైన సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టించే స్థాయికి వైసీపీ దిగజారిందని అబద్ధాలను నిజాలుగా చూపించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. నాయకత్వానికి తగ్గట్టుగానే వైసీపీ శ్రేణుల ఆలోచనా విధానం కూడా దుర్మార్గం,అవినీతితో నిండిపోయిందని విమర్శించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనపై ప్రశంసలు కురిపించారు.

ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో సమర్థవంతమైన పాలన కొనసాగుతోందని అరవింద బాబు పేర్కొన్నారు. విద్యారంగంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులవుతున్నారని తెలిపారు.అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్,డీజిల్ ధరలు భారీగా పెరిగాయని ఎమ్మెల్యే తెలిపారు. అయితే ప్రధాని మోదీ దూరదృష్టి కారణంగా దేశంలో ఇంధన ధరల పెరుగుదల పరిమితంగానే ఉందన్నారు. భవిష్యత్తులో ఇంధన కొరత ఏర్పడే అవకాశాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేసినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అభినందించారు. తాను ఎల్లప్పుడూ సాధారణ ప్రజల మధ్యే ఉంటానని,ధనబలం లేదా అధికారబలం లేకుండా ఒకే వాహనంలో వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటున్నానని అన్నారు.నరసరావుపేటలో అనూష అనే యువతి హత్య ఘటనను ప్రస్తావిస్తూ ఆ కేసులో నిందితుడు వైసీపీ నేతకు చెందిన వ్యక్తి అని ఆరోపించారు. బాధిత కుటుంబానికి వెంటనే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందేలా కలెక్టర్ ద్వారా చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు.వైసీపీ పాలనలో తనపై 64 కేసులు నమోదు చేశారని పోలీసులతో దాడులు చేయించారని ఎమ్మెల్యే ఆరోపించారు. అయినప్పటికీ ప్రజలు కుల,మత,రాజకీయాలకు అతీతంగా తనను ఆదరించి గెలిపించారని పేర్కొన్నారు. నేను ప్రజల కోసమే పని చేస్తాను అని స్పష్టం చేశారు.మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డితో పాటు వైసీపీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని సూచించారు.టీడీపీ, జనసేన,బీజేపీ కార్యకర్తలతో పాటు వైసీపీ కార్యకర్తలు కూడా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పాలనను సమర్థిస్తున్నారని అన్నారు. ప్రజలు 164 సీట్లు ఇచ్చి కూటమి ప్రభుత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఇప్పటికైనా వైసీపీ శ్రేణులు దుర్మార్గపు రాజకీయాలకు స్వస్తి చెప్పి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.



## అంతర్జాతీయ డిఫెండర్స్ అవార్డును అందుకున్న అనకాపల్లి జిల్లా కోఆర్డినేటర్ గుమ్మడి శ్రీ కన్య

**క్రైమ్ కౌంటర్ న్యూస్: గోవా** గోవా రాష్ట్రములో మాండవి నది మార్గం గుండా క్లోజ్ లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ నిర్వహించిన అంతర్జాతీయ–డిఫెండర్స్ అవార్డ్స్ ప్రోగ్రాంలో ఐ హెచ్ఆర్ఎఫ్ నేషనల్ చైర్మన్ & ఫౌండర్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది శ్రీ కొంగర అనిల్ కుమార్ గారు ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహిస్తూ ఆయన మాట్లాడుతూ ఈ మన ఐ ఏచ్ఆర్ఎఫ్ సంస్థను ఈ 2014 ముగ్గురితో స్టార్ట్ చేసి నేటికీ దాదాపు 18 వేల మంది సభ్యులుగా ఉండడం హర్షించదగ్గ విషయం ఈ మన సంస్థ చాలావరకు సమాజం గర్వించదగ్గ ఆశించదగ్గ విషయము ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాల పైన అక్రమాల పైన మానవ హక్కులకు , బాల్యవివాహాలు అరికట్టే దిశగా గృహహింసకు పాల్పడుతున్న మహిళలకు రక్షణగా నిలుస్తూ, ఇలా ప్రతి రంగంలో మానవ హక్కులకు భంగం వాటిల్లితే అక్కడ నష్టం జరిగిన వ్యక్తి గొంతుకగా చేదోడు వాదోడుగా అండగా న్యాయస్థానాల దృష్టికి మానవ హక్కుల సంస్థ లోకాయుక్త సంస్థ ల దగ్గరికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తున్న సంస్థ అన్నారు

# సెంట్రల్ జి.ఎస్.టి కమిషనర్ గా అరుణ్ రిచర్డ్ బాధ్యతల స్వీకరణ

### నూతన జి ఎస్.టి కమిషనర్ ను అభినందిస్తున్న అడిషనల్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ. జి. ఎస్.టి అధికారులతో సమావేశం.

**క్రైమ్ కౌంటర్ న్యూస్....**సెంట్రల్ జి.ఎస్.టి గుంటూరు కమిషనరేట్ నూతన కమిషనర్ గా అరుణ్ రిచర్డ్ గుంటూరు కన్నావారితోటలోని జి.ఎస్.టి ప్రధాన కార్యాలయంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన 2007 సివిల్ సర్వీసెస్ బ్యాచ్ కు చెందిన ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ అధికారి. అరుణ్ రిచర్డ్ విశాఖపట్నం జి.ఎస్.టి, కస్టమ్స్ జోన్ లోని ఐదు కమిషనరేట్లకు అప్పీలెట్ అథారిటీ గా, సెంట్రల్ ట్యాక్స్, కస్టమ్స్ అప్పీల్స్ కమిషనర్ గా పనిచేస్తూ, గుంటూరు జి.ఎస్.టి కి బదిలీ పై వచ్చారు. కమిషనర్ మాతృబాష తెలుగు. సెంట్రల్ జి.ఎస్.టి కమిషనర్ పరిధిలోకి రాష్ట్రంలోని కోనసీమ జిల్లాలు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలు వస్తాయి. ఈ జిల్లాల్లోని ఐదు జి.ఎస్.టి డివిజన్ కార్యాలయాలకు, 36 జి.ఎస్.టి రేంజ్ ఆఫీసు కార్యాలయాలకు కమిషనర్ ప్రాతినిధ్యం వహిస్తారు. కమిషనర్ నేతృత్వంలో అదనపు కమిషనర్లు, సంయుక్త కమిషనర్లు, డిప్యూటీ మరియు అసిస్టెంట్ కమిషనర్లు, సూపరింటెండెంట్లు, ఇన్స్పెక్టర్లు పన్ను వసూళ్లపై దృష్టి సారిస్తారు. అరుణ్ రిచర్డ్ నూతనంగా ఛార్జ్ తీసుకున్న సందర్భంగా శాఖాపరంగా వివిధ హోదాలలోని అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు ఆయనను కలిసి, పుష్ప గుచ్ఛాలు ఇచ్చి అభినందించారు. తొలుత కమిషనర్ కు అడిషనల్ కమిషనర్





బి.లక్ష్మీనారాయణ, జాయింట్ కమిషనర్ దేవ్ కుమార్, పి.ఆర్.ఓ ఆర్.పి.పి కుమార్ ఘనమైన స్వాగతం పలికారు. సిబ్బంది మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.

## పెట్రోల్, డీజిల్ పై వైసీపీ నేతలు నిరసన హాస్యస్పదం:-పంగులూరి. అంజయ్య

### ఉనికి కాపాడుకునేందుకే వైసీపీ నేతలు నిరసనలు



**క్రైం కౌంటర్ కారంపూడి ప్రతినిధి** డీజిల్, పెట్రోల్ పై పెరిగిన మూడు రూపాయల ధరలకు వ్యతిరేకంగా వైసీపీ నిరసనకు పిలు పునివ్వటం సిగ్గుచేటని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, డీసీ చైర్మన్ –4 పంగులూరి. అంజయ్య అన్నారు.మంగళవారం కారంపూడి లోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి.అంజయ్య మాట్లాడుతూ 2019–24 వరకు పదిసార్లు పెట్రోల్ ధరలు పెంచిన అప్పుడు మాట్లాడని నాయకులు.. ఇప్పుడు మాట్లాడే నైతిక హక్కు ఎక్కడుందని ప్రశ్నించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో పెరిగిన ధరలు రాష్ట్ర నిర్ణయాల వల్ల కాదని, అంతర్జాతీయ యుద్ధ పరిస్థితుల ప్రభావంతో కేంద్ర ప్రభుత్వం పెంచిందని తెలిపారు. మీ ఉనికిని కాపాడు కోవటానికి పనికిరాని విషయాలకు రోడ్డు మీదకు వస్తామంటే ప్రజలు అంగీకరించే పరిస్థితులో లేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేని విషయాలపై ధర్నాలు చేస్తామనటం మీ దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. దేశమంతా ఆర్థిక సంక్షోభంలో ఉన్న ఈ తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో రాష్ట్రంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు తీసుకువెళు న్న ఈ సమయంలో పనికి రాని ఆరోపణలు చేసి మరొకసారి ప్రజలతో ఛీ కొట్టించుకొనే పరిస్థితి తెచ్చుకోవద్దన్నారు. జగన్మోహన్ రెడ్డి మాటలు విని రోడ్డుపైకి వచ్చి ప్రజల చేత ఛీకటించుకోవద్దు అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ డిఫెండర్స్ అవార్డును అందుకున్న ఐ హెచ్ఆర్ఎఫ్ విశాఖపట్నం జిల్లా మహిళా సెల్ ప్రెసిడెంట్ గుమ్మడి ఊర్మిళ



**క్రైమ్ కౌంటర్ న్యూస్: గోవా** గోవా రాష్ట్రములో మాండవి నది మార్గం గుండా క్లోజ్ లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ నిర్వహించిన అంతర్జాతీయ–డిఫెండర్స్ అవార్డ్స్ ప్రోగ్రాంలో ఐ హెచ్ఆర్ఎఫ్ నేషనల్ చైర్మన్ & ఫౌండర్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది శ్రీ కొంగర అనిల్ కుమార్ గారు ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహిస్తూ ఆయన మాట్లాడుతూ ఈ మన ఐ ఏచ్ఆర్ఎఫ్ సంస్థను ఈ 2014 ముగ్గురితో స్టార్ట్ చేసి నేటికీ దాదాపు 18 వేల మంది సభ్యులుగా ఉండడం హర్షించదగ్గ విషయం ఈ మన సంస్థ చాలావరకు సమాజం గర్వించదగ్గ ఆశించదగ్గ విషయము ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాల పైన అక్రమాల పైన మానవ హక్కులకు , బాల్యవివాహాలు అరికట్టే దిశగా గృహహింసకు పాల్పడుతున్న మహిళలకు రక్షణగా నిలుస్తూ, ఇలా ప్రతి రంగంలో మానవ హక్కులకు భంగం వాటిల్లితే అక్కడ నష్టం జరిగిన వ్యక్తి గొంతుకగా చేదోడు వాదోడుగా అండగా న్యాయస్థానాల దృష్టికి మానవ హక్కుల సంస్థ లోకాయుక్త సంస్థ ల దగ్గరికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తున్న సంస్థ అన్నారు

# మన్యం కలెక్టర్ సైకిల్ సవారీ



**మే 19 క్రైమ్ కౌంటర్ న్యూస్):**పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి సోమవారం సైకిల్‌పై కలెక్టరేట్‌కు వచ్చారు. రోజూ వచ్చే వాహనాన్ని పక్కనపెట్టి.. పార్వతీపురంలో తన బంగళా నుంచి సుమారు కిలోమీటరు మేర.. సైకిల్ తొక్కుకుంటూ కలెక్టరేట్‌కు చేరుకున్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకోవడం, ఇంధనాన్ని పొదుపు చేయడం అందరి బాధ్యత అని తెలిపారు.

# సైకిల్ తొక్కుతూ రైల్వేస్టేషన్‌కు.. మంత్రి సవిత ఇంధన పొదుపు మంత్రం

**మే 19 క్రైమ్ కౌంటర్ న్యూస్):**ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పిలుపు మేరకు రాష్ట్రంలోని కూటమి నేతలు ఇంధన పొదుపునకు పెద్దపీట వేస్తున్నారు. తాజాగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత కూడా తన కాన్వాయ్‌లోని వాహనాలను పది నుంచి రెండుకు కుదించుకున్నారు. కొద్ది దూరానికైతే సైకిల్‌పై వెళ్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలో సోమవారం జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు రెండు వాహనాల్లోనే వెళ్లారు. పెనుకొండలో జరిగే కార్యక్రమాలకు కాలినడకన, శుభకార్యాలకైతే ఒక వాహనంలోనే వెళ్తున్నారు. కాగా, సోమవారం విజయవాడ వెళ్లేందుకు మంత్రి తన నివాసం నుంచి స్థానిక నాయకులతో కలిసి పెనుకొండ రైల్వేస్టేషన్ వరకు సైకిల్‌పై వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. ఇంధన పొదుపు దేశంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.

ప్రకాశం



APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 169 బుధవారం 20- 05 - 2026 పేజీలు : 4 వెల. 2



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349


## పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన మేనేజర్ (వేలం) కె.వి. రామాంజనేయులు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,పొగాకు బోర్డు మేనేజర్ (వేలం) ఇన్–ఛార్జ్ కె.వి. రామాంజనేయుల స్థానిక 27 వ పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వేలం ప్రక్రియను గ్రేడ్‌ల వారీగా మార్కెట్ సరళిని మంగళవారం నిశితంగా పరిశీలించారు. అనంతరం కొనుగోలుదారులతో (బయ్యర్స్) మాట్లాడి, అన్ని రకాల గ్రేడ్‌ల పొగాకుకు లాభసాటి (గిట్టుబాటు) ధరలు కల్పించాలని కోరారు.ఆయన పొగాకు రైతులతో సమావేశమై మార్కెట్ సరళిని ప్రస్తుతము ఉన్న ప్రతికూల మార్కెట్ కు గల కారణాలను వివరించారు, నిల్వలు త్వరగా అమ్ముడుపోవడానికి రంగు, నాణ్యత దెబ్బతినకుండా చూసుకోవడానికి తమ పొగాకు అమ్మకాలను ఇతర పొగాకు వేలం కేంద్రాలకు మార్చుకోవాలని రైతులకు సూచించారు. వేలం కేంద్ర సిబ్బంది ప్రతిరోజూ గ్రామాల్లో పర్యటించి రైతులకు ప్రస్తుత మార్కెట్ పరిస్థితిని వివరించాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, రైతులు తమ పొగాకు బేళ్లను తీసుకువచ్చే ముందు.. ఒక రోజు ముందుగానే వేలం కేంద్రంను సందర్శించి మార్కెట్ పోకడలను (రన్–ఆఫ్ మార్కెట్) గమనించి, దానికి అనుగుణంగా బేళ్లను సిద్ధం చేసుకునేలా వారిని ప్రోత్సహించాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్. ఏ శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం పంటలను సాగు చేయాలి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్ ,**సబ్ డివిజన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో ప్రకాశం డిపిఎం సుభాషిణి ప్రకాశం లో కలిసిన సందర్భంగా అందరికీ ఓగూరు ఆర్ ఎస్ కే లో సమావేశము మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి కేడర్ వారిగా ఈ సంవత్సరం ఎలాంటి పంటలు వేస్తారు వాటి ప్రణాళిక అదే విధంగా ఈ సంవత్సరం ఈ ఎల్ నినోకారణంగా వర్షాలు చాలా తక్కువ వచ్చే అవకాశం ఉందన్నారుకాబట్టి కరువు తట్టుకునే విధంగా పంటలను ఎలా సాగు చేయాలి అనేది వివరించారు.ప్రతి గ్రామంలో ప్రతి రైతు చేత పి ఎండి ఎస్,సీడ్ పేలటైజేషన్ చేసి చేయించాలనీపేర్కొన్నారు.ద్వారా భూమి ఖాళీగా లేకుండా రైతుకు మంచి ఆదాయం వస్తుందనీ చెప్పారు. పశువులకు మేతగా ఉపయోగించవచ్చు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్య ,ఝాన్సీ ,మనోజ్ డిపిఎం యు, ఏపీసీ ఎన్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిస్కంల సీఎండీలకు మంత్రి గొట్టిపాటి ఆదేశం

**మే 19 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** 'వ్యవసాయ కనెక్షన్ల మంజూరును వేగవంతం చేయాలి. పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ కనెక్షన్లను తక్షణం పరిష్కరించాలి' అని విద్యుత్తు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. విద్యుత్తు పంపిణీ సంస్థల(డిస్కంల) సీఎండీలతో సోమవారం మంత్రి టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు. 'లోవోల్టేజీ సమస్యలు లేకుండా చూసుకోవాలి. వేసవిలో ఎంత డిమాండ్ ఉన్నా విద్యుత్తు అంతరాయాలు ఉండటానికి వీల్లేదు. సాంకేతిక సమస్యలు తలెత్తి విద్యుత్తు కోత విధించాల్సి వస్తే ప్రజలకు ఆ సమాచారం ముందుగా తెలియజేయడంతోపాటు సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండి అలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్, ఆర్డీఎ?సఎస్ లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి' అని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.





## క్రైం కౌంటర్ కౌంటర్ ఎడిటర్ కె వి ప్రసాద్ కు పితృవియోగం.!

### - తండ్రి లేని లోటుతో కుటుంబంలో తీవ్ర విషాదం

### - నాగయ్య మృతితో (క్రైం కౌంటర్ పత్రిక)జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతి

**ఏపీ,పల్నాడు,మే 18(క్రైం కౌంటర్ డెస్క్): ప్రముఖ తెలుగు దినపత్రిక క్రైం కౌంటర్ ఎడిటర్ కేవీ ప్రసాద్ గారి తండ్రి కే.నాగయ్య గారు మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే పలువురు జర్నలిస్టులు, క్రైం కౌంటర్ ప్రతినిధులు, స్నేహితులు ఆయన నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగయ్య గారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన వారు, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని భగవంతుణ్ణి వేడుకుంటూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.**

## 2,482 కుటుంబాలకు రూ4.96 కోట్లు విడుదల! ఎం ఎల్ ఏ ఇంటూరి

**క్రైం కౌంటర్ ప్రతినిధి** ఉలవ పాడు,మత్స్యకారుల సేవలో పథకం ద్వారా, వేట విరామ సమయంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న నిధులు రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం విడుదల కాగా. ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని అలగాయపాలెంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం హాజరయ్యారు . ఒక్కో లబ్ధిదారు కుటుంబానికి 20 వేల రూపాయల చొప్పున అందిస్తున్నట్లు చెప్పారు . ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయనమాట్లాడుతూ ఉలవపాడు మండలంలో 2,230 కుటుంబాలకు 4. 46 కోట్ల రూపాయలు, గుడ్లూరు మండలంలో 252 కుటుంబాలకు 50.4 లక్షలు విడుదలైనట్లు తెలిపారు. మొత్తంగా కందుకూరు నియోజకవర్గంలోని 2,482 మత్స్యకార కుటుంబాల ఖాతాల్లో 4.96 కోట్లు జమ అయ్యాయని వివరించారు. 217 జీవో రద్దు, వేట సమయంలో ఆర్థిక సహాయం, బోట్ల రిజిస్ట్రేషన్, హైస్పీడ్ బోట్ల నిషేధం లాంటి విషయాలలో కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంలో మత్స్యకార గ్రామాలలో అభివృద్ధి పనులు జరగలేదని, తమ ప్రభుత్వంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, తాగు సాగునీటి వసతి, స్మశానాల అభివృద్ధి, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు వివరించారు. గత ఎన్నికల్లో మత్స్యకార కుటుంబాలు తనకు అండగా నిలిచాయని చెబుతూ వారు తన దృకి తీసుకువస్తున్న ప్రతి చిన్న సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తున్నట్లు తెలియజేశారు. మత్స్యకారుల కోసం రామాయపట్నం సమీపంలో 4.5 ఎకరాల విస్తీర్ణంలో, సుమారు 28 కోట్ల రూపాయలతో జెట్టి నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. దీనివల్ల బోట్లు నిలుపుదల, అన్ లోడింగ్, ప్లాట్ ఫారం లాంటి



ఆధునిక వసతులు అందుబాటులోకి వస్తాయన్నారు. మత్స్యకార సేవలో.. పథకం ద్వారా నిధులు తమ అందరికీ ఖాతాల్లో జమ అయ్యాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి ఎమ్మెల్యే, నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, తహసిల్దార్ రవిశంకర్, మత్స్య శాఖ డివో రమేష్, మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీను, ఉపాధ్యక్షుడు కన్నా ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము, క్లస్టర్ ఇంచార్జ్ పోలుబోయిన శ్రీను, పార్టీ నాయకులు వాయిల శ్రీను, జాలమ్మ, వెంకట్రామిరెడ్డి, శ్రీకాంత్, కాటంగారి యానాది, బాలమురళి, రామదాసు, పోలిశెట్టి, చెంచురామిరెడ్డి, కొల్లి రమణ, పిగిలి రమణ, తేజ, అన్ని గ్రామ పార్టీల అధ్యక్షులు, అనుబంధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

## సైకిల్ తొక్కుతూ రైల్వేస్టేషన్‌కు.. మంత్రి సవిత ఇంధన పొదుపు మంత్రం

**మే 19 (క్రైమ్ కౌంటర్ న్యూస్):**ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పిలుపు మేరకు రాష్ట్రంలోని కూటమి నేతలు ఇంధన పొదుపునకు పెద్దపీట వేస్తున్నారు. తాజాగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత కూడా తన కాన్వాయ్‌లోని వాహనాలను పది నుంచి రెండుకు కుదించుకున్నారు. కొద్ది దూరానికైతే సైకిల్‌పై వెళ్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలో సోమవారం జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు రెండు వాహనాల్లోనే వెళ్లారు. పెనుకొండలో జరిగే కార్యక్రమాలకు కాలినడకన, శుభకార్యాలకైతే ఒక వాహనంలోనే వెళ్తున్నారు. కాగా, సోమవారం విజయవాడ వెళ్లేందుకు మంత్రి తన నివాసం నుంచి స్థానిక నాయకులతో కలిసి పెనుకొండ రైల్వేస్టేషన్ వరకు సైకిల్‌పై వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. ఇంధన పొదుపు దేశంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

# సీఎం పర్యటన విజయవంతం చేసిన అందరికీ కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అభినందనలు

## తుమ్మలపెంట “మత్స్యకార సేవలో” కార్యక్రమం ఘన విజయం



**కావలి, మే 19 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుమ్మలపెంటలో నిర్వహించిన “మత్స్యకార సేవలో” కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కావలి శాసనసభ్యులుకావ్య కృష్ణారెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన--బీజేపీ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం, పోలీసు శాఖ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేశారని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సీఎం పర్యటన విజయవంతంగా పూర్తయిందన్నారు.ముఖ్యంగా మత్స్యకార గ్రామాల ప్రజలు అపూర్వ స్పందనతో పెద్ద ఎత్తున సభకు హాజరై ప్రభుత్వంపై ఉన్న విశ్వాసాన్ని చాటిచెప్పారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తుమ్మలపెంట ప్రాంతం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించిందని, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.మత్స్యకార కుటుంబాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి స్పష్టం చేశారని ఎమ్మెల్యే తెలిపారు. మత్స్యకార భరోసా ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు తీరప్రాంత గ్రామాల అభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.సభా ప్రాంగణం ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పన వంటి అంశాల్లో అధికారులు అహర్నిశలు శ్రమించారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఎండ తీవ్రత ఉన్నప్పటికీ అధికారులు, సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం అభినందనీయమన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా ప్రతినిధులు కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు.ఇదే ఉత్సాహం, ఇదే సమన్వయంతో భవిష్యత్తులో కూడా ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులను కోరారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ఉపాధి పనులు పరిశీలన ఎమ్మెల్యే ఇంటూరి



**గుడ్లూరు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**మండలంలోని పోట్లూరు - తెట్టు గ్రామాల మధ్య జరిగిందీ సంఘటన. అటుగా వెళుతున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఉపాధి హామీ పథకం ద్వారా, కాలువలో పూడిక తీస్తున్న కూలీలతో మంగళవారం కొద్దిసేపు ముచ్చటించారు. వ్యవసాయ పనులు లేని సమయంలో, తమకు ఉపాధిహామీ పథకం ఎంతో ఉపయోగంగా ఉందని మహిళలు ఆయనతో అన్నారు.ప్రజలకు మేలు జరిగే పనులు చేపట్టాలని, ఎండల తీవ్రత దృష్ట్యా, కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని , ఉపాధి హామీ పథకం సిబ్బందికి సూచించారు.

# సీఎం పర్యటన విజయవంతం!

## ఎం ఎల్ ఏ కావ్య

**కావలి కంచర్ల మల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుమ్మలపెంటలో నిర్వహించిన “మత్స్యకార సేవలో” కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కావలి శాసనసభ్యులుకావ్య కృష్ణారెడ్డి హృదయపూర్వక అభినందనలను తెలిపారు. ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన--బీజేపీ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం, పోలీసు శాఖ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేశారని ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సీఎం పర్యటన విజయవంతంగా పూర్తయిందన్నారు.ముఖ్యంగా మత్స్యకార గ్రామాల ప్రజలు అపూర్వ స్పందనతో పెద్ద ఎత్తున సభకు హాజరై ప్రభుత్వంపై ఉన్న విశ్వాసాన్ని చాటిచెప్పారని పేర్కొన్నారు.తుమ్మలపెంట ప్రాంతం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించిందని, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారనితెలిపారు.మత్స్యకార కుటుంబాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి స్పష్టం చేశారని తెలిపారు. మత్స్యకార భరోసా ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు తీరప్రాంత గ్రామాల అభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.సభా ప్రాంగణం ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పన వంటి అంశాల్లో అధికారులు అహర్నిశలు శ్రమించారని ప్రశంసించారు. ఎండ తీవ్రత ఉన్నప్పటికీ అధికారులు, సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం అభినందనీయమన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా ప్రతినిధులు కీలక పాత్ర పోషించారని ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలిపారు. కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు.ఇదే ఉత్సాహం, ఇదే సమన్వయంతో భవిష్యత్తులో ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులను కోరారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

# పెంచిన పెట్రోలు,డీజిల్, గ్యాస్,నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలి

### సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు డిమాండ్




పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి ..సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దేశాలు కన్నా, రాష్ట్రాల కన్నా అత్యధికంగా పెట్రోలు, డీజిల్ ధరలు మన రాష్ట్రంలోని అమలవుతుందని అన్నారు.తాజా పెంపుతో రాష్ట్రంలో లీటరు పెట్రోల్ రూ. 113.62, లీటర్ డీజిల్ రూ. 101.24కు చేరింది. చంద్రబాబు ప్రభుత్వం మరో 'బాదుడే బాదుడు' మొదలుపెట్టింది. సూపర్‌సిక్స్ తరహాలో మరో మోసంతో పచ్చి దగా చేస్తోంది. ఇరాన్, అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం సందర్భంలో మన దేశానికి ఎటువంటి ఇబ్బందులు లేదని పెట్రోల్ గ్యాస్ డీజిల్ వర్తలేదని చెప్పిన మోడీ ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిపోగానే ధరలు పెంచడంలో మర్మం ఏమిటని ఆయన అన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాలలో గ్యాస్ కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అధిక ధరలు తగ్గించి పేద ప్రజలకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ మోహన్, డిహెచ్పిఎస్ నియోజకవర్గ కార్యదర్శి నత్తా రామారావు పాల్గొన్నారు.

# సుందరయ్య వర్ధంతి సభ



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య కార్యాలయం లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ దాసరి రామ్మూర్తి అధ్యక్షతన మంగళవారం జరిగింది. రామ్మూర్తి పూలమాల వేసి నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ కార్యదర్శి ఎస్ఐ గౌస్ మాట్లాడుతూ సుందరయ్య ఆశయాన్ని మనం ముందుకు తీసుకెళ్లాలని సమ సమాజం కోసం అందరూ కలిసి పనిచేయాలని అదే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్ కే మల్లికా ఎం పద్మ సభ్యులు డి ఎం రాయుడు ఏఎస్ రావు కుమారి తదితరులు పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ......మార్కాపురం జిల్లా....**మార్కాపురం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ)గా బాధ్యతలు స్వీకరించిన సామ సుబ్బారావును ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్షుడు ఆర్. సంజీవ కుమార్, మార్కాపురం మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎన్. ఏలియా, ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు మందా బాలరాజు (గ్రేడ్--×× హెచ్ఎం), వీర్జిపేట ప్రధానోపాధ్యాయులు కే. ప్రవీణ్ కుమార్, దుపాడు గ్రేడ్--×× హెచ్ఎం కొండేపోగు డానియల్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ఏపీటీఎఫ్ సంపూర్ణ సహకారం అందిస్తుందని డీఈఓకు హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యా ప్రమాణాల అభివృద్ధి దిశగా పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కోరారు.అలాగే మార్కాపురం జిల్లాకు నూతనంగా డీఈఓగా బాధ్యతలు స్వీకరించిన సామ సుబ్బారావుకు ఏపీటీఎఫ్ తరపున హృదయపూర్వక స్వాగతం తెలిపారు.....

# సెంట్రల్ జి.ఎస్.టి కమిషనర్ గా అరుణ్ రిచర్డ్ బాధ్యతల స్వీకరణ

### నూతన జి ఎస్.టి కమిషనర్ ను అభినందిస్తున్న అడిషనల్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ. జి. ఎస్.టి అధికారులతో సమావేశం.

**క్రైమ్ కౌంటర్ న్యూస్....**సెంట్రల్ జి.ఎస్.టి గుంటూరు కమిషనరేట్ నూతన కమిషనర్ గా అరుణ్ రిచర్డ్ గుంటూరు కన్నావారితోటలోని జి.ఎస్.టి ప్రధాన కార్యాలయంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన 2007 సివిల్ సర్వీసెస్ బ్యాచ్ కు చెందిన ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ అధికారి. అరుణ్ రిచర్డ్ విశాఖపట్నం జి.ఎస్.టి, కస్టమ్స్ జోన్ లోని ఐదు కమిషనరేట్లకు అప్పీలెట్ అథారిటి గా, సెంట్రల్ ట్యాక్స్, కస్టమ్స్ అప్పీల్స్ కమిషనర్ గా పనిచేస్తూ, గుంటూరు జి.ఎస్.టి కి బదిలీ పై వచ్చారు. కమిషనర్ మాతృబాష తెలుగు. సెంట్రల్ జి.ఎస్.టి కమిషనర్ పరిధిలోకి రాష్ట్రంలోని కోనసీమ జిల్లాలు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలు వస్తాయి. ఈ జిల్లాల్లోని ఐదు జి.ఎస్.టి డివిజన్ కార్యాలయాలకు, 36 జి.ఎస్.టి రేంజ్ ఆఫీసు కార్యాలయాలకు కమిషనర్ ప్రాతినిధ్యం వహిస్తారు. కమిషనర్ నేతృత్వంలో అదనపు కమిషనర్లు, సంయుక్త కమిషనర్లు, డిప్యూటీ మరియు అసిస్టెంట్ కమిషనర్లు, సూపరింటెండెంట్లు, ఇన్స్పెక్టర్లు పన్ను వసూళ్లపై దృష్టి సారిస్తారు. అరుణ్ రిచర్డ్ నూతనంగా ఛార్జ్ తీసుకున్న సందర్భంగా శాఖాపరంగా వివిధ హోదాలలోని అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు ఆయనను కలిసి, పుష్ప గుచ్ఛాలు ఇచ్చి అభినందించారు. తొలుత కమిషనర్ కు అడిషనల్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ, జాయింట్ కమిషనర్ దేవ్ కుమార్, పి.ఆర్.ఓ ఆర్.పి.పి కుమార్





ఘనమైన స్వాగతం పలికారు. సిబ్బంది మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.

# మన్యం కలెక్టర్ సైకిల్ సవారీ

**మే 19 (క్రైమ్ కౌంటర్ న్యూస్):**పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి సోమవారం సైకిల్‌పై కలెక్టరేట్‌కు వచ్చారు. రోజూ వచ్చే వాహనాన్ని పక్కనపెట్టి.. పార్వతీపురంలో తన బంగళా నుంచి సుమారు కిలోమీటరు మేర.. సైకిల్ తొక్కుకుంటూ కలెక్టరేట్‌కు చేరుకున్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకోవడం, ఇంధనాన్ని పొదుపు చేయడం అందరి బాధ్యత అని తెలిపారు.

# కరెంట్ అందక ఎండుతున్న పొలాలు



క్రైం కౌంటర్ న్యూస్,మే 19: అనంతపురం జిల్లాలోని బోరుబావుల్లో వర్షాకాలంలో నీరు రావడమే కష్టం. అలాంటిది వేసవిలో పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. తోట పంటలు పెట్టుకున్న రైతులు నీటి కోసం నిత్యం బోరుబావుల జూదం ఆడుతుంటారు. రూ.లక్షలు వెచ్చించి అప్పులపాలవుతుంటారు. వారికి ఈ కష్టాలు చాలవన్నట్లు విద్యుత్ కోతలతో ఆ శాఖ అధికారులు వేధిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ విద్యుత్ కోతలతో రైతులు అల్లాడిపోతున్నారు. అనంతపురం రూరల్ మండలం పరిధిలోని ఆలమూరు ఫీడర్‌లో విద్యుత్ సమస్య మరింత తీవ్రంగా ఉంది. వివిధ రూపాల్లో కరెంటు కోతలు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియక రేయింబవళ్లు పొలాల్లోనే ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆలమూరు ఫీడర్ పరిధిలో పదకొండు వందలకు పైగా వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. ఈ ఫీడర్ పరిధిలో ఆలమూరు, ఎంబీ పల్లి, కట్టకిందపల్లి, కాటిగానికాలువ, కక్కలపల్లి, ఆత్మకూరు మండలంలోని యాలేరు, రంగపేట ప్రాంతాల్లో కొత్తభాగం ఉన్నాయి. ఈ ప్రాంతాలకు వ్యవసాయ విద్యుత్ సరఫరా అధ్వానంగా మారింది. నిత్యం అంతరాయాలే అని రైతులు అంటున్నారు. లోడ్ ఎక్కువైనప్పుడు లో వోల్టేజీ సమస్య తలెత్తుతోంది. దీనికితోడు బ్రేక్ డౌన్ పేరిట గంటల తరబడి కరెంట్ కోత విధిస్తున్నారు. ఆలమూరు ఫీడర్ అనంతపురం నగరానికి దగ్గరగా ఉంది. దీంతో విద్యుత్ సిబ్బంది ఎక్కువగా ఎల్‌సీలు తీసుకుని ప్రైవేట్ పనులు చేసుకుంటున్నారని రైతులు మండిపడుతున్నారు.ఆలమూరు, ఎంబీ పల్లి, కక్కలపల్లి, కాటిగానికాలువ తదితర ప్రాంతాల్లో ఉద్యాన పంటలు ఎ క్కువగా ఉన్నాయి. దానిమ్మ, చీనీ, అరటి, టమో టా, దోస, వేరుశనగ, అనప వంటి పంటలను సా గు చేశారు. వేసవిలలో వీటికి నీరు అందించేందుకు రైతులు పడే కష్టాలు వర్ణనాతీతం. ఎండలు మండిపోతున్నాయి. నీరు విధిగా అధించకపోతే పంటలు దెబ్బతింటాయి. నీరు సక్రమంగా వెళితేనే డ్రిప్‌ల ద్వారా పంటలకు మందులు సరిగా చేరుతాయి. కానీ విద్యుత్ కోతల కారణంగా మొక్కలకు, చెట్లకు మందులు సరిగా అందించకలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఇతర పనులు మానుకుని పొలాల్లో కరెంటు కోసం కాపుకాయాల్సి వస్తోందని అంటున్నారు.

విద్యుత్ సమస్య పరిష్కారం కావాలంటే సబ్‌స్టేషన్ ఏర్పాటు ఒక్కటే మార్గమని ఆ శాఖవర్గాలు అంటున్నాయి. కొత్త సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు పలుమార్లు విన్నవించామని బాధిత రైతులు అంటున్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి కూడా తీసుకెళ్లామని చెబుతున్నారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కావాల్సిన స్థలంకు కూడా అందుబాటులో ఉందని అంటున్నారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఆలమూరులో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయించాలని కోరుతున్నారు.

సబ్ స్టేషన్ వస్తేనే.. ఫీడర్‌లో నిత్యం కరెంటు పోతోంది. సబ్‌స్టేషన్ సిబ్బందికి ఫోన్ చేస్తే బ్రేక్ డౌన్, ఎల్‌సీ తీసుకున్నారు అని చెబుతున్నారు. ఇలా ఎప్పుడు తీసేసినా అరగంట నుంచి గంటకుపైగానే కరెటు పోతోంది. తరచూ కోతల కారణంగా పంటకు నీరందించడం సాధ్యం కావడంలేదు. డ్రిప్ ద్వారా మందులు అదించేందుకూ అవస్థలు తప్పడం లేదు. సబ్‌స్టేషన్ వస్తుంది అంటున్నారు. ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నాం. విద్యుత్ కోతలకు భయపడి టమోటా సాగును వాయిదా వేసుకున్నాను. వర్షం వస్తే నాటుకుంటాను.

వ్యవసాయ విద్యుత్ సరఫరా అధ్వానంగా మారింది. కరెంటు పోని రోజంటూ లేదు. రోజుకు ఎంత లేదన్నా పదిసార్లు కట్ చేస్తారు. దీంతో పంటకు నీరందించేందుకు నానా అవస్థలు పడుతున్నాం. మా సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎప్పటికి తీరుతుందో తెలియడం లేదు. పదిరోజుల కిందట టమోటా మొక్కలు నాటాను. ఎండ తీవ్రతకు తట్టుకుని నిలబడాలంటే నీటి తడులు తప్పనిసరి. అధికారులు, నాయకులు స్పందించి, సమస్య లేకుండా చూడాలి.



# నదుల అనుసంధానానికి కేఎల్ రావు ఆద్యుడు

క్రైం కౌంటర్ న్యూస్,మే 19: పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఐదేళ్లలో రూ.50,000 కోట్ల సంపద సృష్టించిందని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలోని తన చాంబరులో ఇంజనీరింగ్ నిపుణుడు కేఎల్ రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నదుల అనుసంధానానికి కేఎల్ రావు ఆద్యుడని నిమ్మల ప్రశంసించారు. హిరాకుడ్, భాక్రానంగల్ వంటి ఆధునిక దేవాలయాలైన అనకట్టలను కట్టి దేశ చరితను మార్చేశారని ప్రశంసించారు. ఈ రోజు నదుల అనుసంధానం గురించి అందరూ మాట్లాడుకుంటున్నామని, కానీ దేశంలో మొదటిసారిగా నదుల అనుసంధానంతో కలిగే ప్రయోజనాల గురించి ఆనాడే ప్రజలను చైతన్యవంతులను చేశారని వెల్లడించారు. అందుకే కేఎల్‌రావు జాతికి స్ఫూర్తి అని కొనియాడారు. దేశంలో కరువు కాటకాలు పోవాలంటే నదుల అనుసంధానం జరగాల్సిందేనని ఆయన సూచించారని పేర్కొన్నారు. గంగా, మహానది, గోదావరి, కృష్ణా, కావేరి నదుల అనుసంధానంతో కరువును రూపుమాపేందుకు సాధ్యమవుతుందని ప్రతిపాదించారని వెల్లడించారు. దేశాన్ని సుభిక్షంగా ఉంచేందుకు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నదుల అనుసంధానంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారని నిమ్మల చెప్పారు. గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేసి పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని రూ.1300 కోట్లతో చంద్రబాబు పూర్తి చేశారన్నారు. ఈ పథకం వృథా అని ప్రతిపక్షనేత హోదాలో, తర్వాత ముఖ్యమంత్రి హోదా లో జగన్ విమర్శించారని అన్నారు.

# చేతితో అత్యంత నైపుణ్యంగా తివాచీల తయారీ

క్రైం కౌంటర్ న్యూస్,మే 19: ఆ అందమైన తివాచీలను చూస్తే భలే ఉన్నాయే..! అని అనిపిస్తుంది. చేతితో అత్యంత నైపుణ్యంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన పనితనానికి ఎవరైనా ముగ్ధులవుతారు. ఏలూరుకే వన్నెతెచ్చిన ఆ తివాచీలకు ఒకప్పుడు దేశవిదేశాల్లో మంచి డిమాండ్ ఉండేది. ఏలూరు నగరంలోని తంగెళ్లమూడి, లక్ష్మీవారపుపేట, శనివారపుపేట, ఆదివారపుపేట ప్రాంతాలు రంగురంగుల తివాచీ తయారీకి కేంద్రాలుగా ఉండేవి. కొన్ని వందల మగ్గాలపై ఇక్కడ నిత్యం తీరిక లేకుండా పనిసాగేది. దేశవిదేశాల నుంచి ఆర్డర్లు ఇచ్చి తయారు చేయించుకునేవారు. తయారీదారులు, కొనుగోలుదారులతో కళకళలాడిన ఈ ప్రాంతాలు గత రెండు దశాబ్దాలుగా వెలవెలబోతున్నాయి. చైనా తివాచీల రాకతో ఇక్కడి పరిశ్రమ కష్టాల్లో పడింది. కరోనా కాలంలో చాలా యూనిట్లు మూతపడ్డాయి. ఏలూరు తివాచీ పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకమైంది. ఈ నేపథ్యంలో ఏలూరులో రూ. 10 కోట్లతో కార్పెట్ క్లస్టర్ ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డీపీఆర్‌ను సిద్ధం చేశాయి. దీంతో ఏలూరు తివాచీ పరిశ్రమకు కొత్త జవసత్వాలు వస్తాయని వేలాది మంది కార్మికులు ఎదురు చూస్తున్నారు.ఏలూరు తివాచీ పరిశ్రమకు అంతటి గుర్తింపు రావడానికి కారణం మన్నిక, నాణ్యత. స్వచ్ఛమైన ఉన్ని, జూట్, కాటన్‌ను ఉపయోగించి అందమైన తివాచీలు తయారు చేస్తారు. సహజమైన రంగులనే తివాచీలకు వాడతారు. 1936 నుంచి 2004 వరకు ఇక్కడి నుంచి వివిధ రకాల కార్పెట్లు అమెరికా, ఆస్ట్రేలియా, జర్మనీ, ఇంగ్లండ్‌లకు ఎగుమతి అయ్యేవి. అప్పట్లో నిష్ణాతులైన 50 మంది కార్మిక కుటుంబాలుండేవి. కాలక్రమంలో యంత్రాలతో చేసిన తివాచీలు మార్కెట్‌ను ముంచెత్తాయి. చైనా, ఇతర దేశాలు వాటిని ఆక్రిలిక్ పెయింట్స్, ఫైబర్ లాంటి కృత్రిమ ముడి సరుకుతో తయారు చేయడంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. చైనా కార్పెట్ పాలిస్టర్ క్లాత్‌ను వాడతారని, దీనివల్ల ఇళ్లలో వేడి పెరుగుతుందని ఇక్కడి వర్కర్లు చెబుతున్నారు. తాము చేతితో తయారు చేసిన కాటన్, జూట్ కార్పెట్లు చల్లదనం ఇస్తాయని వివరించారుకార్మికుల ఉపాధి విషయంలో ది ఏలూరు పైల్ కార్పెట్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ చొరవ చూపింది. కొద్ది నెలల క్రితం కలెక్టర్ వెట్రిసెల్వి, ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన సొసైటీ నేతలు పరిస్థితి వివరించారు. ప్రభుత్వ ఆదేశం మేరకు పలు దఫాలుగా పరిశీలనలు జరిపాక జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం ఆర్.వెంకట్రావు రూ.10 కోట్ల వ్యయంతో కార్పెట్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. ఇందులో 70 శాతం కేంద్రం, 20 శాతం రాష్ట్ర ప్రభుత్వం, పది శాతం సొసైటీ భరించేలా నిర్ణయించారు. ప్రస్తుతం సొసైటీ స్థలం రెండెకరాల్లో నిర్మించిన మూడు షెడ్లలో మగ్గాల ద్వారా కార్మికులు కార్పెట్లు తయారు చేస్తున్నారు. ఇక్కడ కార్మికులకు మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది.

ప్రోత్సహిస్తే ఎగుమతిదారులు వస్తారు

కేంద్ర ప్రభుత్వం స్వదేశీ వస్తువుల తయారీపై ఆసక్తి చూపుతోంది. రాష్ట్రం కూడా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని కోరుతోంది. ఏలూరులో బెస్ట్‌గా



ఉన్న తివాచీ పరిశ్రమ వృద్ధికి ప్రభుత్వాలు ఇంకా చర్యలు చేపట్టాలి. ఎగుమతిదారులుగా మేము ఈ వృత్తిని ప్రోత్సహిస్తున్నాం. ఇంకా చాలా మంది ఎగుమతిదారులు ఇక్కడకు వస్తారు. విరివిగా ఈ సొసైటీకి ముడిసరుకును కూడా సరఫరా చేస్తున్నాం.మా తాత ముత్తాల నుంచి ఈ పరిశ్రమలో ఉన్నాం. నాకు 56 సంవత్సరాలు. నా జీవితం ఇందులో వెళ్లదీస్తున్నాను. 1980లో మూడువేల మంది కార్మికులు శనివారపుపేట, దెందులూరులో మగ్గాల్లో పనిచేసేవారు. ఇంతకుముందు ట్రైనింగ్ కార్యక్రమాలను కేంద్రం నిర్వహించేది. ఇటీవలే ఒక బ్యాచ్‌గా 30 మందికి శిక్షణ పూర్తి చేశారు. కనీసం ఆరు నెలలైనా యువతకు శిక్షణ ఇవ్వాలి. చదువు లేకపోయినా కూడా యువతను ఈ శిక్షణలో పాల్గొనేలా అవకాశం కల్పించాలి.

కనీసం రోజుకు మూడు, నాలుగు గంటలు పనిచేస్తే రూ. 200 వరకు కూలీ వస్తోంది. ఎప్పటి నుంచో ఈ వృత్తిలో ఉన్నాం. ఆసక్తి ఉన్న మహిళలు చాలా మంది శిక్షణ పొందేందుకు సిద్ధం గా ఉన్నారు. లక్ష్మీవారపుపేట, ఆదివారపుపేటల్లో మా ముస్లిం కుటుంబాలే ఎక్కువ ఈ శిక్షణలో చేరుతున్నారు.ఏలూరు తివాచీ పరిశ్రమలో సంప్రదాయబద్ధంగా ముస్లిం కుటుంబాలే ఎక్కువగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం నాలుగైదు కుటుంబాలే ఈ పరిశ్రమను నడుపుతున్నాయి. కొంతమంది చిన్న కుటీర పరిశ్రమగా ఇళ్లలోనే వీవర్స్ లూమ్‌తో వివిధ రకాలైన డోర్‌మ్యాట్‌లు, కార్పెట్లు, ఇతర అలంకరణలకు ఉపయోగపడే ఉ త్పత్తులను తయారు చేస్తుంటారు. కనీసం నలుగురు నుంచి ఆరుగురి వరకు లూమ్ (మగ్గం)పై పనిచేస్తుంటారు. ముడిసరుకును రాజస్థాన్, హరియాణాల నుంచి తెస్తుంటారు. నైపుణ్య శిక్షణ తీసుకోవడానికి ఇక్కడి యువత సిద్ధంగా ఉ న్నారు. ఇటీవలే 30 మందితో ఒక బ్యాచ్ రెండు నెలల పాటు శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఎక్కువ యూనిట్ల ద్వారా ఎక్కువ పరిమాణంలో ఉత్పత్తి చేస్తే ఖర్చులు తగ్గుతాయి. తివాచీ తయారీకి నూలు, జూట్, కాటన్‌పై ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు.

# యూరియాకు ప్రత్యేక కార్డుల విధానం




క్రైం కౌంటర్ న్యూస్,మే 19: ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ ఏడాది రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ఎల్‌నినో పరిస్థితులను తగ్గట్టు ఖరీఫ్ సీజన్-2026 ముందస్తు ప్రణాళికలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సాగు సన్నద్ధతపై సోమవారం రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, జేడీఏలు, జిల్లా వ్యవసాయ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. జిల్లాల నుంచి డీఏవోలు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగునీరు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, యంత్ర పరికరాలు, మార్కెటింగ్ వంటి అంశాల్లో ప్రభుత్వ వ్యూహాన్ని మంత్రి వివరించారు. 'రాష్ట్రవ్యాప్తంగా విత్తనాలు, ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి. యూరియా సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం. ఎరువుల దుర్వినియోగం, అక్రమ రవాణాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే డీలర్లపై తక్షణ చర్యలు తప్పవు. రైతులకు యూరియాను పారదర్శకంగా అందించేందుకు ప్రత్యేక కార్డుల విధానాన్ని అమలు చేయనున్నాం. ఈ కార్డు ద్వారా అవసరానికి అనుగుణంగా యూరియా పొందే అవకాశం కల్పిస్తాం. ఎరువులు, విత్తనాల సరఫరా, నిల్వలు, పంపిణీపై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది' అని మంత్రి చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. సచివాలయ సిబ్బంది ద్వారా ప్రచారం చేయాలని, గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు.


# నకిలీ మద్యం కేసులో తుది ఛార్జిషీట్ దాఖలు చేసిన అధికారులు

**నకిలీ మద్యం కేసులో సిట్, ఎక్సైజ్ శాఖ అధికారులు కీలక ముందడుగు వేశారు. ఈ కేసుకు సంబంధించి మంగళవారం కోర్టులో తుది చార్జిషీట్ దాఖలు చేశారు. మొత్తం 1,300 పేజీలతో రూపొందించిన ఈ ఛార్జిషీట్‌లో 25 మందిపై అభియోగాలు మోపారు.**

క్రైం కౌంటర్ న్యూస్,మే 19: నకిలీ మద్యం కేసులో సిట్, ఎక్సైజ్ అధికారులు కీలక ముందడుగు వేశారు. ఈ కేసుకు సంబంధించి మంగళవారం కోర్టులో తుది చార్జిషీట్ దాఖలు చేశారు. మొత్తం 1,300 పేజీలతో రూపొందించిన ఈ ఛార్జిషీట్‌లో 25 మందిపై అభియోగాలు మోపారు. అలాగే 89 మందిని సాక్షులుగా చేర్చినట్లు సిట్, ఎక్సైజ్ శాఖ అధికారులు వివరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పేర్కొన్న ఏ1 జనార్దన్ రావు నకిలీ మద్యం తయారీ, సరఫరా వ్యవహారాలు నిర్వహించినట్లు సిట్ గుర్తించింది.వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ సహకారంతోనే అతడు ఈ కల్తీ మద్యం తయారు చేసినట్లు ఛార్జిషీట్‌లో సిట్ స్పష్టం చేసింది. అలాగే కల్తీ మద్యం తయారు చేయడం ద్వారా జనార్దన్ రావుతో పాటు జోగి రమేష్ లబ్ధి పొందినట్లు అందులో పేర్కొంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పలువురి వాంగ్మూలాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను కోర్టుకు సిట్ సమర్పించింది.



# సినిమా



## సిరివెన్నెల కామెంట్స్..

సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి ఒకానొక సందర్భంలో తన పాటల రచనపై చేసిన ఆత్మ విమర్శ, నిరంతర ఎదుగుదల పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తుంది. తన సుదీర్ఘ రచనా ప్రస్థానంలో "ఈ పాట ఇలా రాయకుండా ఉంటే బాగుండేది" అని తనకు అనిపించిన సందర్భాలు ఉన్నాయా అని అడిగిన ప్రశ్నకు ఆయన సూటిగా స్పందించారు. అనుభవం పెరుగుతున్న కొద్దీ తన భావాలు స్థిరపడుతున్నాయని, అప్పుడు గతంలో తాను తెలిసిగాని తెలియకగాని బాధ్యతారహితంగా వ్యవహరించి ఉంటానా అని వెనక్కి వెళ్లి చూసుకుంటానని ఆయన వివరించారు. ప్రేక్షకులు ఒక పాటను మెచ్చుకున్నప్పుడు, అది కేవలం కవి ప్రతిభకు మాత్రమే కాకుండా, వారి స్వంత అభిరుచికి ఇచ్చిన మన్నన అని సిరివెన్నెల స్పష్టం చేశారు. "మీరు మొట్టమొదట తెలుసుకోవాల్సింది మీరు ఎప్పుడు మెచ్చుకున్నా, మీరు ఎప్పుడు ఒక గౌరవాన్ని ఇచ్చినా అది మీ అభిరుచికి మీరు ఇచ్చిన మెప్పుదల" అని ఆయన అన్నారు. అభిరుచిని గుర్తించి, దానిని పెంచుకోగలగడమే ముఖ్యమని ఆయన భావించారు. తన రచనలు ప్రశంసలు అందుకోవడంతో పాటు, నిర్మాణాత్మక విమర్శలను కూడా ఆహ్వానించాలనే ఉద్దేశాన్ని తెలియజేశారు.ఒకానొక పాటలో "సెల్ ఫోన్ లో సొల్లు కారుస్తూ" అనే వాక్యం తనను చాలా చికాకు పెట్టిందని, అలాంటి వాక్యం ఉన్న పాట పెద్ద హిట్ కావడం విచిత్రమని ఆయన పేర్కొన్నారు. ఈ వాక్యంపై ఎవరూ తనను ప్రశ్నించకపోవడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "నీకేం పోయేకాలం రా ఇలా రాసావ్ అని అడగాలి కదా మీరు" అని ప్రేక్షకులను ఉద్దేశించి అన్నారు. తాను ఆ వాక్యాన్ని రాయకపోయినప్పటికీ, అలాంటి పదజాలం పట్ల సమాజంలో విమర్శ లేకపోవడం పట్ల ఆయన ఆవేదన చెందారు. ప్రాంతాలను బట్టి పదాలకు అర్థాలు మారుతాయని, ఒక ప్రాంతంలో సాధారణమైన పదం మరొక ప్రాంతంలో బూతుగా భావించబడవచ్చని ఆయన వివరించారు. తెలియకుండా జరిగే ఇలాంటి తప్పులు రచనా ప్రస్థానంలో ఉంటాయని ఆయన అంగీకరించారు.తన మొదటి రోజుల్లో రాసిన కొన్ని వాక్యాలు లేదా పాటలు సరిహద్దు దాటినట్లుగా అనిపించిన సందర్భాలు ఉన్నాయని సిరివెన్నెల వెల్లడించారు. అలాంటి ఒకటి రెండు పాటలు రాయకుండా ఉంటే బాగుండునని తనకు అనిపించిందని, అవి హిట్ కానందుకు తాను సంతోషపడలేదని అన్నారు. సందర్భం వచ్చినప్పుడు తాను స్వయంగా వాటిని వెల్లడించి, తనను తాను విమర్శించుకోవడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తన ఎదుగుదలకు స్వీయ విమర్శే మార్గమని ఆయన నమ్మారు. "నిన్ను నువ్వు పొగుడుకున్నట్టుగా ఎవరూ నిన్ను పొగడలేరు. నిన్ను నువ్వు విమర్శించినట్టుగా ఎవరూ నిన్ను విమర్శించలేరు. శత్రువు కూడా నిన్ను తిట్టలేడు" అనే సూత్రాన్ని ఆయన పంచుకున్నారు.



# ఈ పండ్లు ఆరోగ్యానికి ఒక సూపర్‌ఫుడ్!

ప్రకృతి మనకు ప్రసాదించిన ఎన్నో అద్భుతమైన పండ్లలో లసోరా ఒకటి. దీనిని తెలుగులో నక్కెర లేదా విరిగి పండు అని పిలుస్తారు. దీని శాస్త్రీయ నామం కార్డియా మైక్సా . పైన చూడటానికి చిన్నవిగా, లోపల జిగురుగా ఉండే ఈ పండ్లు సాధారణంగా వేసవి కాలంలో లభిస్తాయి. ఈ చిన్న పండులో దాగున్న ఆరోగ్య రహస్యాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. నక్కెర పండులో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఫైబర్, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. దీనిలోని ఔషధ గుణాలు బాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ల నుండి శరీరాన్ని కాపాడతాయి.

ఆరోగ్య ప్రయోజనాలు:

శ్వాసకోస వ్యాధుల నివారణ: ఉబ్బసం దీర్ఘకాలిక దగ్గు మరియు జలుబుతో బాధపడేవారికి ఈ పండు మేలు చేస్తుంది. ఇది ఊపిరితిత్తులలోని శ్లేష్మాన్ని తొలగించి, శ్వాస తీసుకోవడం సులభతరం చేస్తుంది.

కీళ్ల నొప్పులు, వాపులు: వృద్ధాప్యంలో వచ్చే కీళ్ల నొప్పులు తగ్గించడానికి నక్కెర పండును ఆయుర్వేదంలో వాడతారు. ఇది ఎముకల బలాన్ని పెంచడంలో కూడా తోడ్పడుతుంది.

కాలేయ రక్షణ: ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాలేయం పనితీరు మెరుగుపడుతుంది. శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపడానికి సహాయపడుతుంది.

జీర్ణక్రియ మెరుగుదల: దీనిలోని జిగురు పదార్థం మరియు ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తాయి. కడుపులో మంట, ఎసిడిటీ వంటి సమస్యలకు ఇది మంచి పరిష్కారం.

చర్మ వ్యాధులు: చర్మంపై వచ్చే అలర్జీలు, దురదలను తగ్గించడానికి ఈ పండు లోపలి గుజ్జును ఉపయోగిస్తారు.

నక్కెర పండును పచ్చడి రూపంలో లేదా ఎండబెట్టి వడియాలుగా కూడా చేసుకుంటారు. సీజనల్‌గా దొరికే ఇలాంటి దేశీ పండ్లను తినడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా



ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కాబట్టి, మీకు ఎక్కడైనా ఈ నక్కెర చెట్టు కనిపిస్తే, ఆ పండ్లను సేకరించి మీ ఆహారంలో భాగం చేసుకోండి.


# పచ్చ యాలకులు, నల్ల యాలకులు..

భారతీయ వంటకాల్లో మసాలా దినుసులకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అందులోనూ 'యాలకులు' అనగానే మనకు వెంటనే నోరూరించే స్వీట్లు, ఘుమఘుమలాడే బిర్యానీలు గుర్తుకు వస్తాయి. ఆహారానికి మంచి ఫ్లేవర్‌ను ఇవ్వడంలో యాలకులను మించిన సుగంధ ద్రవ్యం మరొకటి లేదు. అయితే యాలకుల్లో మనం ప్రధానంగా రెండు రకాలను చూస్తుంటాం. ఒకటి లేత ఆకుపచ్చ రంగులో ఉండే చిన్న యాలకులు మరొకటి నలుపు లేదా ముదురు గోధుమ రంగులో ఉండే పెద్ద యాలకులు ఈ రెండూ యాలకుల జాతికే చెందినప్పటికీ, వీటి రుచులు, గుణాలు ఆరోగ్య ప్రయోజనాల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. ఆ తేడాలు ఏమిటో ఇప్పుడు వివరంగా చూద్దాం.

రంగు పరిమాణంలో తేడాలు: పచ్చ యాలకులు పరిమాణంలో చాలా చిన్నవిగా, ఆకుపచ్చ రంగులో అందంగా ఉంటాయి. వీటి పైపొర చాలా పలుచగా ఉంటుంది, లోపల చిన్న చిన్న నల్లని గింజలు ఉంటాయి. నల్ల యాలకులు అలా కాదు, ఇవి పరిమాణంలో కాస్త పెద్దవిగా, లావుగా ఉంటాయి. ఇవి ముదురు గోధుమ రంగు లేదా నలుపు రంగులో ఉండి, చాలా గరుకైన మందపాటి పైపొరను కలిగి ఉంటాయి.

రుచి, సువాసనలో వ్యత్యాసం: పచ్చ యాలకుల రుచి కొద్దిగా తీపిగా ఉండి, ఘాటైన మనసుకు ఆహ్లాదాన్నిచ్చే సుగంధభరితమైన వాసనను వెదజల్లుతాయి. కానీ నల్ల యాలకులు కొంచెం ఘాటుగా, ఒక విధమైన పొగ వాసనతో కూడిన గాఢమైన సువాసనను కలిగి ఉంటాయి. వంటకాల్లో వీటి వాడకం ఎలా ఉంటుంది?: పచ్చ యాలకులను సాధారణంగా తీపి పదార్థాలలో (స్వీట్స్) ఎక్కువగా ఉపయోగిస్తారు. పాయసం, ఖీర్, హల్వా, రకరకాల మిఠాయిలు, అలాగే ప్రతిరోజూ తాగే టీ పాలలో మంచి ఫ్లేవర్ కోసం వీటిని వాడుతారు. ఇవి ఆహారానికి అద్భుతమైన సువాసనను,





కొద్దిపాటి తీపిని అందిస్తాయి. మరోవైపు నల్ల యాలకులను మసాలా వంటకాల్లో, ఘాటైన రుచి అవసరమైన కూరల్లో వాడుతారు. బిర్యానీ, పులావ్, దాల్ మఖానీ, నాన్-వెజ్ కూరలు గ్రేవీ కర్రీలలో వీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఇది వంటకాలకు చాలా విలక్షణమైన మసాలా రుచిని ఇస్తుంది.

ఆరోగ్య ప్రయోజనాలు ఔషధ గుణాలు: చిన్న యాలకులు (పచ్చ యాలకులు) జీర్ణక్రియను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తాయి. భోజనం తర్వాత వీటిని నమలడం వల్ల నోటి దుర్వాసన పోయి, ఇది ఒక మంచి న్యాచురల్ మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగపడుతుంది. జలుబు, వికారం నుండి ఉపశమనం కలిగించడంలో కూడా ఇవి సాయపడతాయి. ఇక పెద్ద యాలకుల (నల్ల యాలకులు) విషయానికి వస్తే, ఇవి కూడా జీర్ణ వ్యవస్థను చురుకుగా ఉంచుతాయి. ముఖ్యంగా వీటిలోని వేడి చేసే గుణాలు జలుబు, దగ్గు, గొంతు నొప్పి లేదా గొంతులో గరగర వంటి సమస్యల నుండి వేగంగా ఉపశమనం కలిగిస్తాయి. శ్వాసకోశ సమస్యలకు ఇవి చాలా మేలు చేస్తాయని ఆయుర్వేదం చెబుతోంది.

ధర, లభ్యతలో తేడా: పచ్చ యాలకుల సాగు ఉత్పత్తికి ప్రత్యేక వాతావరణం అవసరం. వాటి ఉత్పత్తి పరిమితంగా ఉంటుంది కాబట్టి, పచ్చ యాలకులు మార్కెట్లో ఎప్పుడూ కాస్త ఖరీదైనవిగానే ఉంటాయి. నల్ల యాలకులు వాటితో పోలిస్తే కొద్దిగా తక్కువ ధరకు లభిస్తాయి. కాబట్టి వీటిని గరం మసాలా ప్యాకెట్లలో విరివిగా ఉపయోగిస్తుంటారు.

ఈ రెండింటిలో ఏది ఉత్తమం?: నిజానికి, ఈ రెండు రకాల యాలకులకు వేర్వేరు ప్రత్యేకతలు, ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. తీపి వంటకాలకు పచ్చ యాలకులు ప్రాణం పోస్తే, మసాలా వంటకాలకు నల్ల యాలకులు రుచిని అమాంతం పెంచుతాయి. ఆరోగ్య పరంగా చూస్తే రెండూ అద్భుతమైనవే. కాబట్టి ఈ రెండింటినీ ఒకదానితో ఒకటి పోల్చలేము. మనం చేసుకునే వంటకాన్ని బట్టి వంటగదిలో ఈ రెండింటికీ సమప్రాధాన్యం ఇవ్వడం ఉత్తమం.

# పుచ్చకాయను కోసేటప్పుడు నురుగు వస్తే జాగ్రత్త..


పుచ్చకాయను 35డిగ్రీల నుండి 45డిగ్రీల మధ్య ఉండే తీవ్రమైన ఎండలో గంటల తరబడి ఉంచినప్పుడు, దాని లోపల ఉష్ణోగ్రత పెరిగి సహజంగా ఉండే ఈస్ట్‌లు ఉత్తేజితమవుతాయి. దీనివల్ల పండులోని చక్కెరలు పులిసిపోయి వాయువులు విడుదలవుతాయి. పుచ్చకాయను కోసినప్పుడు లేదా పండుపై పగుళ్ల నుండి నురుగు బయటకు వస్తుందంటే అది లోపల పూర్తిగా కుళ్ళిపోయిందని అర్థం. ఇలాంటి పండును తింటే తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, విరేచనాలు కిడ్నీ ఫెయిల్యూర్ వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తవచ్చు. రసాయనాలు, బ్యాక్టీరియా ముప్పు పుచ్చకాయలు వేగంగా పెరగడానికి లోపల ఎర్రగా కనిపించడానికి కొందరు నైట్రేట్ ఎరువులు లేదా 'ఎరిత్రోసిన్ డై' వంటి నిషేధిత రసాయనాలను వాడుతుంటారు. పుచ్చకాయను కోసినప్పుడు లోపల ముదురు పసుపు రంగు చారలు లేదా పెద్ద రంధ్రాలు కనిపిస్తే అవి రసాయనాల ప్రభావం అని గుర్తించాలి. అలాగే, నేలపై పెరిగే ఈ పండ్ల తొక్కపై సాల్మొనెల్లా లేదా ఇ. కోలి వంటి బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంది. పండును కోసే ముందు దానిని శుభ్రంగా కడగకపోతే, ఆ బ్యాక్టీరియా కత్తి ద్వారా లోపలి గుజ్జుకు చేరి మన శరీరాన్ని అనారోగ్యానికి గురిచేస్తుంది.

మార్కెట్లో పుచ్చకాయను కొనేటప్పుడు ఈ క్రింది జాగ్రత్తలు తప్పనిసరి:

ఎండలో ఉన్న పుచ్చకాయను తాకినప్పుడు అది వేడిగా ఉంటే కొనవద్దు. పండు ఎప్పుడూ బయటి వాతావరణం కంటే చల్లగా ఉండాలి.

పండును తట్టినప్పుడు మరీ గట్టిగా లేదా లోపల ఖాళీగా ఉన్నట్లు పటపటమని శబ్దం వస్తే అది లోపల కుళ్ళిపోవడానికి సిద్ధంగా ఉందని అర్థం.

పుచ్చకాయ తొక్కపై మెరుపు తగ్గి గోధుమ లేదా పసుపు రంగులోకి మారినా, కాండం దగ్గర జిగురుగా ఉన్నా అది పాడైపోయినట్లే.



కోయని పుచ్చకాయను గది ఉష్ణోగ్రతలో వారం రోజులు, కోసిన పండును ఫ్రిజ్‌లో 2-3 రోజులకు మించి ఉంచకూడదు. పుచ్చకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినప్పటికీ, దానిని ఎంచుకోవడంలో అజాగ్రత్తగా ఉంటే ప్రాణాలకే ప్రమాదం. ఎల్లప్పుడూ తాజాగా కోసిన, శుభ్రమైన పండ్లనే తీసుకోవడం శ్రేయస్కరం.

గమనిక: ఈ సమాచారం ఆరోగ్య నిపుణుల హెచ్చరికలు వైద్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా సంపుటి : 02 సంచిక : 174 బుధవారం 20- 05 - 2026 పేజిలు : 4 వెల. 2



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349







## క్రైం కౌంటర్ కౌంటర్ ఎడిటర్ కె వి ప్రసాద్ కు పితృవియోగం.!

### - తండ్రి లేని లోటుతో కుటుంబంలో తీవ్ర విషాదం

### - నాగయ్య మృతితో (క్రైం కౌంటర్ పత్రిక)జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతి

**ఏపీ,పల్నాడు,మే 18(క్రైం కౌంటర్ డెస్క్):** ప్రముఖ తెలుగు దినపత్రిక క్రైం కౌంటర్ ఎడిటర్ కేవీ ప్రసాద్ గారి తండ్రి కే.నాగయ్య గారు మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే పలువురు జర్నలిస్టులు, క్రైం కౌంటర్ ప్రతినిధులు, స్నేహితులు ఆయన నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగయ్య గారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన వారు, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని భగవంతుణ్ణి వేడుకుంటూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి.!





**ఎన్టీఆర్ జిల్లా,మైలవరం నియోజకవర్గం,మే 18(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత ఉత్తమ పార్లమెంటేరియన్, ఆదర్శ రాజకీయ నేత, సిపిఎం పార్టీ తొలి జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉదయం సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి వి ఆంజనేయులు పాల్గొని నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితరం రాజకీయ నేతలు సుందరయ్య గారి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని, రాజకీయాలంటే వ్యాపారం గాను, కుల ప్రాధాన్యత కోసం మత ప్రాధాన్యత పెంచు పెంచుకునేందుకు జరుగుతున్న నేటి సమాజంలో సుందరయ్య గారు కులం మతం ప్రాంతం లింగ భేదాలకు వ్యతిరేకంగా సమసమాజ నిర్మాణం కోసం కార్మిక వర్గ స్థాపన కోసం ఎనలేని సేవలు అందించారని ఆయన కొనియాడారు, సమాజంలో అంతరాలు పోవాలంటే మనుషులంతా ఒక్కటై కలిసి ఉండాలని మానివాలి మొత్తం ఒకటేనని మార్క్సిస్టు సిద్ధాంతం బోధనలను ప్రజలకు ఆచరణాత్మకంగా చూపించిన నాయకుడు సుందరయ్య అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రావూరి రమేష్, పి జ్యోతి,ఎస్ పౌలు, ఇసాక్, సిఐటియు ఎం శ్రీను, తిరుపతిరావు, కళ్యాణి, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల బంద్ రోజున మందుల కొరత ఉండదు


### ఎన్‌టీఆర్ జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ వెల్లడి

**విజయవాడ,మే 18(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ ఉ డ్రగ్గిస్ట్స్ పిలుపు మేరకు ఈ నెల 20న నిర్వహించనున్న దేశవ్యాప్త బంద్ సందర్భంగా ప్రజలకు మందుల సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎన్‌టీఆర్ జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ తెలిపారు. జిల్లాలో గుర్తించిన మెడికల్ షాపులు, ఆసుపత్రుల మెడికల్ స్టోర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల జనరిక్ మెడికల్ షాపులు, అలాగే అన్ని మెడ్‌ప్లస్ స్టోర్లు బంద్ రోజున కూడా పనిచేస్తాయని తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అత్యవసర మందులు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.





## బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి,బి.అర్. అంబేత్కర్ మండపానికి విరాళామందించిన టీ.డీ.పీ.నాయకులు





**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::** బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి,బి.అర్. అంబేత్కర్ మండపానికి విరాళామందించిన టీ.డీ.పీ.నాయకులు శోభనాద్రి చౌదరి పెదపాలపర్రు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి అధ్యక్షతన టీ.డీ.పీ.నాయకుల సమక్షంలో ముదినేపల్లి లో నిర్మిస్తున్న అంబేద్కర్ కమిటీ భవనం నకు అధ్యక్షులు సేవా బాబూరావు,గద్దె రాజు, వారి కమిటీ సభ్యులకీ చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి 50,000 రూపాయలు, మరియు టీ.డీ.పీ. రాష్ట్ర డాక్టర్ సెల్ సభ్యులు ఈడుపుగంటి శ్రీనివాస్ 50,000 రూపాయలు విరాళంగానూ మొత్తం లక్ష రూపాయలు అందించారు. బాబు జగజీవన్ రామ్ విగ్రహ నిర్మాణం కోసం టీ.డీ.పీ.ఎస్ సీ. సెల్ అధ్యక్షులు కత్తి సుధీర్,ఏసుపోగు దానియేలు వారి కమిటీ సభ్యులకు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి 50,000రూపాయలు, ఈడుపుగంటి శ్రీనివాస్ 50,000 రూపాయలు విరాళం మొత్తం లక్ష రూపాయలు అందించారు. చల్లగుళ్ల శోభనాద్రి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదలకు అండగా నిలబడుతూ అందరూ ఆనందంగా ఉండాలనే సంకల్పంతో చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. సేవ బాబూరావు,కత్తి సుధీర్,ఏసుపోగు దానియేలు లు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి కోసం ఎనలేని సేవ చేస్తూ భావి తరాలకు,భవిష్యత్తులో అందరికి తెలియ చేయటానికి, అందరికి మార్గ దర్శకులు గా నాయకులు చేసిన సేవలను తెలియ చేస్తున్న ప్రభుత్వం టీ.డీ.పీ.పార్టీ ఎన్.డీ.ఏ.కూటమి తోనే సాధ్యమన్నారు .కార్యక్రమంలో డి.సి. చైర్మన్ సురేష్, కోడూరు శేషుబాబు, అట్లూరి లోకేష్,దావు నాగరాజు,శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ బొంగు రవి, గుడివాడ వేణు, సూదాబత్తుల సుధ,పరసా విశ్వేశ్వరరావు, బొర్రా శేషు, జోగి రామకృష్ణ,శొంఠి నాగరాజు, వీరిశెట్టి కొండ, అడుసుమిల్లి రాము, చెడిక పవన్, రంగరాజు, బత్తుల రవి, పంతగాని సురేష్, గంటా రాకేష్, సోమా ఈశ్వర సత్యనారాయణ, కారుమూరి మురళి, యార్లగడ్డ గంగయ్య, పరిసే శ్యామ్, వీరమల్లు చంటి, మైనేడి మహేంద్ర,బోయిన రాంబాబు, పెయ్యల కృష్ణకాంత్, నాయుడు నాగరాజు, పిల్లి నాగరాజు, మండలంలోని వివిధ గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బ్రేక్ డౌన్, ఎల్‌సీ అంటున్న సిబ్బంది




**క్రైం కౌంటర్ న్యూస్ మే 19:** అనంతపురం జిల్లాలోని బోరుబావుల్లో వర్షాకాలంలో నీరు రావడమే కష్టం. అలాంటిది వేసవిలో పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. తోట పంటలు పెట్టుకున్న రైతులు నీటి కోసం నిత్యం బోరుబావుల జూదం ఆడుతుంటారు. రూ.లక్షలు వెచ్చింది అప్పులపాలవుతుంటారు. వారికి ఈ కష్టాలు చాలవన్నట్లు విద్యుత్ కోతలతో ఆ శాఖ అధికారులు వేధిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ విద్యుత్ కోతలతో రైతులు అల్లాడిపోతున్నారు. అనంతపురం రూరల్ మండలం పరిధిలోని ఆలమూరు ఫీడర్‌లో విద్యుత్ సమస్య మరింత తీవ్రంగా ఉంది. వివిధ రూపాల్లో కరెంటు కోతలు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియక రేయింబవళ్లు పొలాల్లోనే ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆలమూరు ఫీడర్ పరిధిలో పదకొండు వందలకు పైగా వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. ఈ ఫీడర్ పరిధిలో ఆలమూరు, ఎంబీ పల్లి, కట్టకిందపల్లి, కాటిగానికాలువ, కక్కలపల్లి, ఆత్మకూరు మండలంలోని యాలేరు, రంగపేట ప్రాంతాల్లో కొత్తభాగం ఉన్నాయి. ఈ ప్రాంతాలకు వ్యవసాయ విద్యుత్ సరఫరా అధ్వానంగా మారింది. నిత్యం అంతరాయాలే అని రైతులు అంటున్నారు. లోడ్ ఎక్కువైనప్పుడు లో వోల్టేజీ సమస్య తలెత్తుతోంది. దీనికితోడు బ్రేక్ డౌన్ పేరిట గంటల తరబడి కరెంట్ కోత విధిస్తున్నారు. ఆలమూరు ఫీడర్ అనంతపురం నగరానికి దగ్గరగా ఉంది. దీంతో విద్యుత్ సిబ్బంది ఎక్కువగా ఎల్‌సీలు తీసుకుని ప్రైవేట్ పనులు చేసుకుంటున్నారని రైతులు మండిపడుతున్నారు.ఆలమూరు, ఎంబీ పల్లి, కక్కలపల్లి, కాటిగానికాలువ తదితర ప్రాంతాల్లో ఉద్యాన పంటలు ఎ క్కువగా ఉన్నాయి. దానిమ్మ, చీనీ, అరటి, టమో టా, దోస, వేరుశనగ, అనప వంటి పంటలను సా గు చేశారు. వేసవిలలో వీటికి నీరు అందించేందుకు రైతులు పడే కష్టాలు వర్ణతీతం. ఎండలు మండిపోతున్నాయి. నీరు విధిగా అధించకపోతే పంటలు దెబ్బతింటాయి. నీరు సక్రమంగా వెళితేనే డ్రిప్‌ల ద్వారా పంటలకు మందులు సరిగా చేరుతాయి. కానీ విద్యుత్ కోతల కారణంగా మొక్కలకు, చెట్లకు మందులు సరిగా అందించకలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఇతర పనులు మానుకుని పొలాల్లో కరెంటు కోసం కాపుకాయాల్సి వస్తోందని అంటున్నారు.

విద్యుత్ సమస్య పరిష్కారం కావాలంటే సబ్‌స్టేషన్ ఏర్పాటు ఒక్కటే మార్గమని ఆ శాఖవర్గాలు అంటున్నాయి. కొత్త సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు పలుమార్లు విన్నవించామని బాధిత రైతులు అంటున్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి కూడా తీసుకెళ్లామని చెబుతున్నారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కావాల్సిన స్థలంకు కూడా అందుబాటులో ఉందని అంటున్నారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఆలమూరులో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయించాలని కోరుతున్నారు.

సబ్ స్టేషన్ వస్తేనే.. ఫీడర్‌లో నిత్యం కరెంటు పోతోంది. సబ్‌స్టేషన్ సిబ్బందికి ఫోన్ చేస్తే బ్రేక్ డౌన్, ఎల్‌సీ తీసుకున్నారు అని చెబుతున్నారు. ఇలా ఎప్పుడు తీసేసినా అరగంట నుంచి గంటకుపైగానే కరెటు పోతోంది. తరచూ కోతల కారణంగా పంటకు నీరందించడం సాధ్యం కావడంలేదు. డ్రిప్ ద్వారా మందులు అదించేందుకూ అవస్థలు తప్పడం లేదు. సబ్‌స్టేషన్ వస్తుంది అంటున్నారు. ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నాం. విద్యుత్ కోతలకు భయపడి టమోటా సాగును వాయిదా వేసుకున్నాను. వర్షం వస్తే నాటుకుంటాను.

వ్యవసాయ విద్యుత్ సరఫరా అధ్వానంగా మారింది. కరెంటు పోని రోజంటూ లేదు. రోజుకు ఎంత లేదన్నా పదిసార్లు కట్ చేస్తారు. దీంతో పంటకు నీరందించేందుకు నానా అవస్థలు పడుతున్నాం. మా సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎప్పటికి తీరుతుందో తెలియడం లేదు. పదిరోజుల కిందట టమోటా మొక్కలు నాటాను. ఎండ తీవ్రతకు తట్టుకుని నిలబడాలంటే నీటి తడులు తప్పనిసరి. అధికారులు, నాయకులు స్పందించి, సమస్య లేకుండా చూడాలి.



# నాడు 1300 కోట్లతో ఎత్తిపోతల పథకం పూర్తి

**క్రైం కౌంటర్ న్యూస్ మే 19:** పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఐదేళ్లలో రూ.50,000 కోట్ల సంపద సృష్టించిందని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలోని తన చాంబరులో ఇంజనీరింగ్ నిపుణుడు కేఎల్ రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నదుల అనుసంధానానికి కేఎల్ రావు ఆద్యుడని నిమ్మల ప్రశంసించారు. హిరాకుడ్, భాక్రానంగల్ వంటి ఆధునిక దేవాలయాలైన అనకట్టలను కట్టి దేశ చరితను మార్చేశారని ప్రశంసించారు. ఈ రోజు నదుల అనుసంధానం గురించి అందరూ మాట్లాడుకుంటున్నామని, కానీ దేశంలో మొదటిసారిగా నదుల అనుసంధానంతో కలిగే ప్రయోజనాల గురించి ఆనాడే ప్రజలను చైతన్యవంతులను చేశారని వెల్లడించారు. అందుకే కేఎల్‌రావు జాతికి స్ఫూర్తి అని కొనియాడారు. దేశంలో కరువు కాటకాలు పోవాలంటే నదుల అనుసంధానం జరగాల్సిందేనని ఆయన సూచించారని పేర్కొన్నారు. గంగా, మహానది, గోదావరి, కృష్ణా, కావేరి నదుల అనుసంధానంతో కరువును రూపుమాపేందుకు సాధ్యమవుతుందని ప్రతిపాదించారని వెల్లడించారు. దేశాన్ని సుభిక్షంగా ఉంచేందుకు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నదుల అనుసంధానంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారని నిమ్మల చెప్పారు. గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేసి పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని రూ.1300 కోట్లతో చంద్రబాబు పూర్తి చేశారన్నారు. ఈ పథకం వృథా అని ప్రతిపక్షనేత హోదాలో, తర్వాత ముఖ్యమంత్రి హోదా లో జగన్ విమర్శించారని అన్నారు.

# పునర్వైభవం దిశగా తివాచీ పరిశ్రమ

**క్రైం కౌంటర్ న్యూస్ మే 19:** ఆ అందమైన తివాచీలను చూస్తే భలే ఉన్నాయే..! అని అనిపిస్తుంది. చేతితో అత్యంత నైపుణ్యంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన పనితనానికి ఎవరైనా ముగ్ధులవుతారు. ఏలూరుకే వన్నెతెచ్చిన ఆ తివాచీలకు ఒకప్పుడు దేశవిదేశాల్లో మంచి డిమాండ్ ఉండేది. ఏలూరు నగరంలోని తంగెళ్లమూడి, లక్ష్మీవారపుపేట, శనివారపుపేట, ఆదివారపుపేట ప్రాంతాలు రంగురంగుల తివాచీ తయారీకి కేంద్రాలుగా ఉండేవి. కొన్ని వందల మగ్గాలపై ఇక్కడ నిత్యం తీరిక లేకుండా పనిసాగేది. దేశవిదేశాల నుంచి ఆర్డర్లు ఇచ్చి తయారు చేయించుకునేవారు. తయారీదారులు, కొనుగోలుదారులతో కళకళలాడిన ఈ ప్రాంతాలు గత రెండు దశాబ్దాలుగా వెలవెలబోతున్నాయి. చైనా తివాచీల రాకతో ఇక్కడి పరిశ్రమ కష్టాల్లో పడింది. కరోనా కాలంలో చాలా యూనిట్లు మూతపడ్డాయి. ఏలూరు తివాచీ పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకమైంది. ఈ నేపథ్యంలో ఏలూరులో రూ. 10 కోట్లతో కార్పెట్ క్లస్టర్ ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డీపీఆర్‌ను సిద్ధం చేశాయి. దీంతో ఏలూరు తివాచీ పరిశ్రమకు కొత్త జవసత్వాలు వస్తాయని వేలాది మంది కార్మికులు ఎదురు చూస్తున్నారు.ఏలూరు తివాచీ పరిశ్రమకు అంతటి గుర్తింపు రావడానికి కారణం మన్నిక, నాణ్యత. స్వచ్ఛమైన ఉన్ని, జూట్, కాటన్‌ను ఉపయోగించి అందమైన తివాచీలు తయారు చేస్తారు. సహజమైన రంగులనే తివాచీలకు వాడతారు. 1936 నుంచి 2004 వరకు ఇక్కడి నుంచి వివిధ రకాల కార్పెట్లు అమెరికా, ఆస్ట్రేలియా, జర్మనీ, ఇంగ్లండ్‌లకు ఎగుమతి అయ్యేవి. అప్పట్లో నిష్ణాతులైన 50 మంది కార్మిక కుటుంబాలుండేవి. కాలక్రమంలో యంత్రాలతో చేసిన తివాచీలు మార్కెట్‌ను ముంచెత్తాయి. చైనా, ఇతర దేశాలు వాటిని ఆక్రిలిక్ పెయింట్స్, ఫైబర్ లాంటి కృత్రిమ ముడి సరుకుతో తయారు చేయడంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. చైనా కార్పెట్ పాలిస్టర్ క్లాత్‌ను వాడతారని, దీనివల్ల ఇళ్లలో వేడి పెరుగుతుందని ఇక్కడి వర్కర్లు చెబుతున్నారు. తాము చేతితో తయారు చేసిన కాటన్, జూట్ కార్పెట్లు చల్లదనం ఇస్తాయని వివరించారుకార్మికుల ఉపాధి విషయంలో ది ఏలూరు పైల్ కార్పెట్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ చొరవ చూపింది. కొద్ది నెలల క్రితం కలెక్టర్ వెట్రిసెల్వి, ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన సొసైటీ నేతలు పరిస్థితి వివరించారు. ప్రభుత్వ ఆదేశం మేరకు పలు దఫాలుగా పరిశీలనలు జరిపాక జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం ఆర్.వెంకట్రావు రూ.10 కోట్ల వ్యయంతో కార్పెట్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. ఇందులో 70 శాతం కేంద్రం, 20 శాతం రాష్ట్ర ప్రభుత్వం, పది శాతం సొసైటీ భరించేలా నిర్ణయించారు. ప్రస్తుతం సొసైటీ స్థలం రెండెకరాల్లో నిర్మించిన మూడు షెడ్లలో మగ్గాల ద్వారా కార్మికులు కార్పెట్లు తయారు చేస్తున్నారు. ఇక్కడ కార్మికులకు మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది.

ప్రోత్సహిస్తే ఎగుమతిదారులు వస్తారు

కేంద్ర ప్రభుత్వం స్వదేశీ వస్తువుల తయారీపై ఆసక్తి చూపుతోంది. రాష్ట్రం కూడా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని కోరుతోంది. ఏలూరులో బెస్ట్‌గా



ఉన్న తివాచీ పరిశ్రమ వృద్ధికి ప్రభుత్వాలు ఇంకా చర్యలు చేపట్టాలి. ఎగుమతిదారులుగా మేము ఈ వృత్తిని ప్రోత్సహిస్తున్నాం. ఇంకా చాలా మంది ఎగుమతిదారులు ఇక్కడకు వస్తారు. విరివిగా ఈ సొసైటీకి ముడిసరుకును కూడా సరఫరా చేస్తున్నాం.మా తాత ముత్తాల నుంచి ఈ పరిశ్రమలో ఉన్నాం. నాకు 56 సంవత్సరాలు. నా జీవితం ఇందులో వెళ్లదీస్తున్నాను. 1980లో మూడువేల మంది కార్మికులు శనివారపుపేట, దెందులూరులో మగ్గాల్లో పనిచేసేవారు. ఇంతకుముందు ట్రైనింగ్ కార్యక్రమాలను కేంద్రం నిర్వహించేది. ఇటీవలే ఒక బ్యాచ్‌గా 30 మందికి శిక్షణ పూర్తి చేశారు. కనీసం ఆరు నెలలైనా యువతకు శిక్షణ ఇవ్వాలి. చదువు లేకపోయినా కూడా యువతను ఈ శిక్షణలో పాల్గొనేలా అవకాశం కల్పించాలి.

కనీసం రోజుకు మూడు, నాలుగు గంటలు పనిచేస్తే రూ. 200 వరకు కూలీ వస్తోంది. ఎప్పటి నుంచో ఈ వృత్తిలో ఉన్నాం. ఆసక్తి ఉన్న మహిళలు చాలా మంది శిక్షణ పొందేందుకు సిద్ధం గా ఉన్నారు. లక్ష్మీవారపుపేట, ఆదివారపుపేటల్లో మా ముస్లిం కుటుంబాలే ఎక్కువ ఈ శిక్షణలో చేరుతున్నారు.ఏలూరు తివాచీ పరిశ్రమలో సంప్రదాయబద్ధంగా ముస్లిం కుటుంబాలే ఎక్కువగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం నాలుగైదు కుటుంబాలే ఈ పరిశ్రమను నడుపుతున్నాయి. కొంతమంది చిన్న కుటీర పరిశ్రమగా ఇళ్లలోనే వీవర్స్ లూమ్‌తో వివిధ రకాలైన డోర్‌మ్యాట్‌లు, కార్పెట్లు, ఇతర అలంకరణలకు ఉపయోగపడే ఉత్పత్తులను తయారు చేస్తుంటారు. కనీసం నలుగురు నుంచి ఆరుగురి వరకు లూమ్ (మగ్గం)పై పనిచేస్తుంటారు. ముడిసరుకును రాజస్థాన్, హరియాణాల నుంచి తెస్తుంటారు. నైపుణ్య శిక్షణ తీసుకోవడానికి ఇక్కడి యువత సిద్ధంగా ఉన్నారు. ఇటీవలే 30 మందితో ఒక బ్యాచ్ రెండు నెలల పాటు శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఎక్కువ యూనిట్ల ద్వారా ఎక్కువ పరిమాణంలో ఉత్పత్తి చేస్తే ఖర్చులు తగ్గుతాయి. తివాచీ తయారీకి నూలు, జూట్, కాటన్‌పై ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు.

# ఖరీఫ్ సన్నద్ధతపై మంత్రి అచ్చెన్న సమీక్ష



**క్రైం కౌంటర్ న్యూస్ మే 19:** ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ ఏడాది రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ఎల్‌నినో పరిస్థితులను తగ్గట్టు ఖరీఫ్ సీజన్-2026 ముందస్తు ప్రణాళికలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సాగు సన్నద్ధతపై సోమవారం రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, జేడీఏలు, జిల్లా వ్యవసాయ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. జిల్లాల నుంచి డీఏవోలు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగునీరు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, యంత్ర పరికరాలు, మార్కెటింగ్ వంటి అంశాల్లో ప్రభుత్వ వ్యూహాన్ని మంత్రి వివరించారు. 'రాష్ట్రవ్యాప్తంగా విత్తనాలు, ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి. యూరియా సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం. ఎరువుల దుర్వినియోగం, అక్రమ రవాణాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే డీలర్లపై తక్షణ చర్యలు తప్పవు. రైతులకు యూరియాను పారదర్శకంగా అందించేందుకు ప్రత్యేక కార్డుల విధానాన్ని అమలు చేయనున్నాం. ఈ కార్డు ద్వారా అవసరానికి అనుగుణంగా యూరియా పొందే అవకాశం కల్పిస్తాం. ఎరువులు, విత్తనాల సరఫరా, నిల్వలు, పంపిణీపై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది' అని మంత్రి చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. సచివాలయ సిబ్బంది ద్వారా ప్రచారం చేయాలని, గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు.

# డీఈవో, ఏపీసీల సదస్సు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 19:** డీఈవోలు, సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్తలతో విద్యాశాఖ బుధవారం సచివాలయంలో సదస్సు నిర్వహిస్తోంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరుగుతుంది. జిల్లాల్లో పాఠశాలల స్థితిగతులు, ప్రభుత్వ పాఠశాలల పురోగతి, ఇతరత్రా అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నారు. ఒక్కో డీఈవోకు పది నిమిషాలు మాట్లాడే అవకాశం కల్పించనున్నారు. భవిష్యత్తులో విద్యారంగం బలోపేతంపై మంత్రి పలు సూచనలు చేయనున్నారు.



# ఆ నిధుల విడుదలపై మత్స్యకారుల హర్షం.. కృష్ణానదిలో బోట్లతో ర్యాలీ

**క్రైం కౌంటర్ న్యూస్ మే 19:** కృష్ణానదిలో బోట్లతో మత్స్యకారులు భారీ ర్యాలీ నిర్వహించారు. మత్స్యకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బోట్ల ప్రదర్శన చేశారు. వరుసగా రెండో ఏడాది 'మత్స్యకారుల సేవలో' పథకం కింద నిధుల విడుదల చేయడంపై మత్స్యకార కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. తమ సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనంగా కృష్ణానదిలో బోట్ల ర్యాలీతో ప్రభుత్వానికి మత్స్యకారులు మద్దతు తెలియజేశారు. వేట నిషేధ సమయంలో ఇబ్బంది పడకుండా ఒక్కో మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వం రూ.20 వేల ఆర్థిక భరోసా ఇస్తోంది.నిరుడు 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్ల సాయాన్ని ప్రభుత్వం అందజేసింది. ఈ ఏడాది 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సహాయాన్ని సీఎం చంద్రబాబు అందించనున్నారు. ఇవాళ(మంగళవారం) నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం తుమ్మలపెంటలో మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొననున్నారు. మత్స్యకారుల కుటుంబాలతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించనున్నారు. రెండేళ్లలోనే 'మత్స్యకారుల సేవలో' పథకం ద్వారా రూ.505 కోట్ల సాయాన్ని కూటమి ప్రభుత్వం అందించింది.



## ఏపీ ప్రభుత్వం, ప్రతివాదులకు నోటీసులు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 19:** పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో ప్రభుత్వ స్థలంలో మతపరమైన కట్టడాల నిర్మాణాలు, కూల్చివేతల వివాదంపై సుప్రీం కోర్టు స్టేటస్ కో విధించింది. తదుపరి విచారణ వరకు వివాదాస్పద ప్రాంతంలో యథాతథ స్థితి కొనసాగించాలని ఆదేశించింది. ఈ వ్యవహారంపై కౌంటర్ దాఖలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతోపాటు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఆకివీడు కట్టడాల వివాదంపై ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఈ నెల 6వ తేదీన జయంతి ఉన్మత్త సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేశారు. ఈ పిటిషన్ సోమవారం జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... ఆకివీడులో దళిత క్షత్రువులు ఏళ్ల తరబడి పూజలు చేసుకుంటున్న గొంతెనమ్మ ఆలయాన్ని స్థానికుల అభిప్రాయాలతో సంబంధం లేకుండా ఏకపక్షంగా కూల్చివేశారని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో మతపరమైన నిర్మాణాలు, కూల్చివేతలకు సంబంధించి సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన మార్గదర్శకాలను ఉల్లంఘించారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. కాగా, ప్రతివాదులైన ఏపీ ప్రభుత్వంతోపాటు మరో ఐదుగురికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా సమాధానం చెప్పాలని ఆదేశించింది. అప్పటి వరకూ ఆ ప్రాంతంలో ఎలాంటి నిర్మాణాలు, కూల్చివేతలు చేపట్టకుండా యథాతథ స్థితిని కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను జూలై 13కి వాయిదా వేసింది.

## ఆస్తి కోసం తల్లిదండ్రులపై దాడి



**క్రైం కౌంటర్ న్యూస్ మే 19:** ఆస్తి కోసం కొడుకు, కోడలు, మనుమడు కొడుతున్నారని పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం కొత్తోటకు చెందిన వృద్ధ దంపతులు జిల్లా ఎస్పీకి సోమవారం భీమవరంలో ఫిర్యాదు చేశారు. కొత్తోటకు చెందిన కొపనాతి కస్తూరిబాయి, సూర్యనారాయణ దంపతులకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. ఇంటి స్థలంతో సుమారు ఒక ఎకరం పైబడి ఆస్తి ఉంది. ఇప్పటికే పెద్ద కుమారుడు ముత్యాలరాజు మిగిలిన వారికి తెలియకుండా ఐదు సెంట్ల స్థలం రాయించుకున్నాడు. ఇటీవల పొలం కూడా రాయాలని కుమారుడు, మనుమలు రాధాకృష్ణ, శేఖర్ కర్రలతో దాడిచేసి కొట్టడంతో వృద్ధ దంపతులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఓ కుమార్తె మొగల్తూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు నామమాత్రపు సెక్షన్లతో కేసు నమోదుచేశారని తన తల్లితండ్రులకు పూర్తి రక్షణ కావాలని ఆమె విజ్ఞప్తి చేసింది. ఈ విషయమై మొగల్తూరు ఎస్ఐ జి.వాసును వివరణ కోరగా మీడియాలో వస్తున్నవి ఆవాస్తవాలని వృద్ధ దంపతుల ఫిర్యాదు మేరకు ఈ నెల 16న కేసు నమోదు చేశామని నిందితులపై చర్యలు తీసుకుని త్వరలో చార్జ్‌షీట్ దాఖలు చేస్తామని వివరించారు.

## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

**క్రైం కౌంటర్ న్యూస్ మే 19:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శుక్ర, శని, ఆదివారాల తరహాలో సోమవారం కూడా తిరుమల రద్దీగానే కనిపించింది. వేసవి సెలవులతో పాటు మొక్కులున్న భక్తులూ అధికంగా తిరుమలకు వస్తున్న క్రమంలో తిరుమల కొండ కిటకిటలాడుతోంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని కంపార్టుమెంట్లతో పాటు నారాయణగిరి పార్కులోని షెడ్లు నిండిపోయి క్యూలైన్ కృష్ణతేజ విశ్రాంతి భవనం మీదుగా రింగులోరోడ్డులో శిలాతోరణం సర్కిల్ వరకు వ్యాపించింది. వీరికి 12 గంటల దర్శన సమయం పడుతోంది. మరోవైపు తిరుమలకు ప్రవేశమార్గమైన అలిపిరి సోమవారం వాహనాలతో కిక్కిరిసింది. చెక్‌పాయింట్ నుంచి గరుడ సర్కిల్ వరకు వాహనాలు క్యూకట్టాయి. అలిపిరి, శ్రీవారి మెట్టు కాలినడక మార్గాలు కూడా రద్దీగానే ఉన్నాయి.

వారాంతంలో 2.56 లక్షల మందికి దర్శనం


శుక్ర, శని, ఆదివారాల్లో 2,56,719 మంది భక్తులకు శ్రీవారి దర్శనం లభించింది. శుక్రవారం 75,688 మంది, శనివారం 90,011 మంది, ఆదివారం 91,020 మంది భక్తులు దర్శించుకున్నారు. ఇక, 1.12 లక్షల మంది శ్రీవారికి తలనీలాలు సమర్పించారు. అలాగే రూ.10.84 కోట్లు హుండీ ఆదాయం లభించింది. మరోవైపు ఈ మూడురోజుల్లో 32,200 వాహనాలు తిరుమలకు చేరుకున్నాయి. సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి 9 వేల వాహనాలు కొండెక్కడం గమనార్హం.

# తొలి ఏడాది రూ.149 కోట్లతో నిర్వహణ

**క్రైం కౌంటర్ న్యూస్ మే 19:** ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా భావిస్తున్న 'సంజీవని' ప్రాజెక్టును రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు ఆరోగ్యశాఖ సిద్ధమైంది. ఇటీవలే ఈ ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ సోమవారం ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ డిజిటల్ కేర్ కో-ఆర్డినేషన్, హెల్త్ కేర్ డెలవరీ సిస్టమ్ పేరుతో దీనిని అమలుల్లోకి తీసుకురానున్నారు. ప్రాజెక్టు అమలుకు తొలి ఏడాది రూ.149 కోట్లు ఖర్చు అవుతుందని ఆరోగ్యశాఖ అంచనా వేసింది. తొలి ఏడాది ఖర్చులో ఎక్కువ భాగం రూ.90 కోట్లను నేషనల్ హెల్త్ మిషన్ నుంచి తీసుకోనున్నారు. మిగిలిన రూ.59 కోట్లను రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నుంచి కేటాయించనున్నారు. రెండో ఏడాది రూ55.5 కోట్లు ఖర్చు అవుతుందని ఆరోగ్యశాఖ అంచనా వేసింది. దీనిలో రూ.45.5 కోట్లను నేషనల్ హెల్త్ మిషన్ నుంచి, మిగిలిన రూ.10 కోట్లు రాష్ట్ర వాటా కింద కేటాయించనున్నారు. సంజీవనికి సంబంధించి పూర్తిస్థాయిలో ఆర్ఎఫ్‌పీ ఆమోదించిన తర్వాత టెండర్లకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆరోగ్యశాఖ కమిషనర్ దీనిపై చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఔషధ మండలి ఏర్పాటు..

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం 15 మంది సభ్యులతో కూడిన ఔషధ మండలి(పార్మసీ కౌన్సిల్)ని ఏర్పాటు చేసింది. ఇటీవల నిర్వహించిన ఫార్మసీ ఎన్నికల్లో డి.ఎన్.ఆర్.పి. రెడ్డి, ఎన్. విజయభాస్కర్, డి. నరేంద్ర, పి. రాంబాబు, టి. సుబ్బరామగుప్తా, వి.ఎస్. కల్యాణచక్రవర్తి ఎన్నికయ్యారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఎస్.ఎల్.ఎన్. ప్రసాద్‌రెడ్డి, ఎస్. కుసుమకుమారి, కె. రవీంద్రరెడ్డి, జి. దుర్గాప్రసాద్, పి.



సౌజన్యాలను నామినేట్ చేసింది. వీరితోపాటు రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డి. శ్రీహరి, డీఎంఈ, డీజీ డ్రగ్స్, డ్రగ్స్ విభాగంలోని సీనియర్ అనలిస్టులు ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉంటారు. ఫార్మసీ కౌన్సిల్ చైర్మన్‌ను వీరు ఎన్నుకోనున్నారు.

జీవోలో పొరపాటు

ఫార్మసీ కౌన్సిల్ కోసం ఆరోగ్య శాఖ విడుదల చేసిన జీవోలో పొరపాటు దొర్లింది. డాక్టర్ డి. శ్రీహరిని ఫార్మసీ కౌన్సిల్ మెంబర్‌గా నియమించిన ప్రభుత్వం.. ఆయనను ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్‌గా పేర్కొంది. కానీ, ఇప్పటి వరకు మెడికల్ కౌన్సిల్‌కు చైర్మన్ ఎన్నిక జరగలేదు. జీవోకు సవరణ చేయాలని పలువురు కోరుతున్నారు.

# ఇసుక అక్రమ తవ్వకాలపై త్వరగా తేల్చండి!




**క్రైం కౌంటర్ న్యూస్ మే 19:** ఇసుక అక్రమ తవ్వకాలపై పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సుప్రీంకోర్టు సూచించింది. ఈ అంశంపై పెండింగ్‌లో ఉన్న 77 రిట్ పిటిషన్ల విచారణను కొత్తబెంచ్‌కు అప్పగించాలని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసి?హలతో కూడిన సుప్రీం ధర్మాసనం సోమవారం నిర్దేశించింది. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై జయ ప్రకాశ్ వెంచర్స్ పవర్ లిమిటెడ్(జెపీ వెంచర్స్)కు వ్యతిరేకంగా గతంలో గ్రీన్ ట్రైబ్యునల్ తీర్పు ఇచ్చింది. జేపీ వెంచర్స్‌కు దాదాపు రూ.18 కోట్ల జరిమానా విధించింది. ఆ తీర్పును 2023లో జేపీ వెంచర్స్ సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. అప్పటి నుంచి విచారణ జరుగుతూనే ఉంది. ఈ క్రమంలో ఇసుక అక్రమ తవ్వకాలపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలన్న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. 'రాష్ట్రప్రభుత్వం జారీచేసిన డిమాండ్ నోటీసులను సవాలు చేస్తూ జేపీ వెంచర్స్ 51, ప్రతిమ ఇన్‌ఫ్రా 19, జీసీకేసీ 7 కలిపి మొత్తం 77 రిట్ పిటిషన్లను ఏపీ హైకోర్టు ముందు దాఖలు చేశాయి. విచారించిన ఏకసభ్య ధర్మాసనం ఆ డిమాండ్ నోటీసులపైస్టే ఇస్తూ పోతోంది' అని ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది. అయితే, ఎన్జీటీ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున హైకోర్టు తన ముందున్న కేసులపై త్వరగా విచారణ ముగించాల్సిందిగా కోరాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గత విచారణ సందర్భంగా జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. ఆ పిటిషన్ సోమవారం మరోసారి విచారణకు రాగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ్ లూథ్రా, హుజేఫా అహ్మదీతోపాటు ఇరుపక్షాల తరఫున ముకుల్ రోహిత్గి, మాధవి దివాన్ వాదనలు వినిపించారు.ఇసుక అక్రమ తవ్వకాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు సుదీర్ఘంగా విచారించిందని, అయితే తీర్పు వెలువరించకముందే ఆ ధర్మాసనంలోని ప్రిసైడింగ్ జడ్జి పదవీ విరమణ పొందారని తెలిపారు. దీంతో 77 రిట్ పిటిషన్లపై ఎలాంటి ముందడుగూ పడలేదన్నారు. ప్రధాన కేసుతోపాటు ఇతర పిటిషన్లను మరో ధర్మాసనం విచారించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు.. తీర్పు రాకముందే జడ్జి రిటైర్ అయినందున కేసును మళ్లీ మొదటి నుంచి విచారించాల్సిన అవసరం ఉన్నట్లు కనిపిస్తోందని వ్యాఖ్యానించింది. ఈ అంశానికి సంబంధించిన అన్ని పిటిషన్ల విచారణను తక్షణమే కొత్త బెంచ్‌కు అప్పగించాలని హైకోర్టు సీజేకు సూచించింది. అన్ని పిటిషన్లు కలిపి విచారించడం సాధ్యంకాని పక్షంలో కనీసం ప్రధాన కేసునైనా వేరుచేసి త్వరగా విచారణ చేపట్టాలని నిర్దేశించింది. పర్యావరణ నష్టంపై పరిహారం అంశాన్ని తాము ప్రస్తుతానికి విచారించడం లేదని, కక్షిదారులు తమ వాదనలన్నింటినీ హైకోర్టులోన్టే స్వేచ్ఛగా వినిపించుకోవచ్చని తెలిపింది. తదుపరి విచారణను జూలై మొదటి వారానికి వాయిదా వేసింది.


# భారీగా పెరుగుతున్న విద్యార్థుల అడ్మిషన్లు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 19:** ప్రభుత్వ పాఠశాలలకు అడ్మిషన్లు పోటెత్తుతున్నాయి. సర్కారీ బడుల్లో సాధించిన పదో తరగతి ఫలితాలపై.. కూటమి ప్రభుత్వం జారీచేసిన వైవిధ్యమైన అధికారిక ప్రకటనలు సర్వత్రా చర్చనీయాంశం అయ్యాయి. ఇది విద్యార్థుల తల్లిదండ్రులను విపరీతంగా ఆకర్షిస్తోంది. అడ్మిషన్లలో ప్రతిబింబిస్తోంది. నాలుగు రోజుల కిందట ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదును ప్రారంభించగా.. 14,800 కొత్త అడ్మిషన్లు వచ్చాయి. కాకినాడ జిల్లాలో అత్యధికంగా 2600 మంది, తూర్పుగోదావరి జిల్లాలో 1100 మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. వీరిలో ఎక్కువ మంది ప్రైవేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ బడుల్లోకి మారినట్లు అధికారులు గుర్తించారు. మిగిలిన జిల్లాల్లోనూ వందల సంఖ్యలో విద్యార్థులు 'ప్రైవేటు'ను వీడి ప్రభుత్వ బడుల్లో చేరుతున్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో 3లక్షల మంది విద్యార్థులను (10 శాతం) ప్రభుత్వ బడుల్లో పెంచాలని పాఠశాల విద్యాశాఖ లక్ష్యంగా నిర్దేశించుకుంది. సగటున జిల్లాకు 10వేల మందిని పెంచాలని, అంటే ప్రతి పాఠశాలకు పది మంది, ప్రతి తరగతికి ఒకరిని పెంచే ప్రణాళికను రూపొందించారు.

అడ్మిషన్ల కోసం ప్రతి పాఠశాల స్థాయిలో ఒక కమిటీని నియమిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడు, సర్పంచ్, గ్రామ లేదా వార్డు కార్యదర్శి, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ నుంచి ఒక సభ్యుడు, గ్రామ సమాఖ్యల ప్రతినిధులతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. వారంతా కలిసి ఆ గ్రామంలోని ప్రభుత్వ బడిలో కనీసం పది మంది పిల్లలను చేర్పించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలిక సదుపాయాలు, అర్హులైన ఉపాధ్యాయులు, ఇటీవల విద్యార్థులు సాధించిన ఫలితాలు, విద్యార్థులకు అందించే స్కూల్ కిట్, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలను వివరించి, ప్రభుత్వ బడుల్లో పిల్లల్ని చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు.

దీనికోసం ప్రత్యేకంగా 'బడి పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో అధికారులు ప్రభుత్వ బడుల్లో చదివిన విద్యార్థుల మార్కులతో కరపత్రాలు పంచుతున్నారు. పాఠశాలల్లోని వసతులపై విద్యార్థులతోనే వీడియోలు రూపొందించి ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ టీచర్లు కూడా ఇంటింటి ప్రచారం చేపడుతూ.. అడ్మిషన్లు పెంచడంపై దృష్టి సారించారు.


ఆ పాఠశాలలపై ప్రధానంగా దృష్టిప్రైవేటు పాఠశాలలను ఏ, బీ, సీ ఇలా 3



కేటగిరీలుగా వర్గీకరిస్తున్నారు. వాటిలో మొదటి రెండు కేటగిరీల పాఠశాలల్లో వసతులు మెరుగ్గానే ఉంటున్నాయి. టీచర్లను కూడా అర్హులైన వారినే కొనసాగిస్తున్నారు. కానీ చాలా చోట్ల సీ కేటగిరీ పాఠశాలల్లో మాత్రం వసతుల లేమితో పాటు నాణ్యమైన బోధన అందించే టీచర్లు కనిపించడం లేదు. అలాంటప్పుడు ఆ పాఠశాలలకు పిల్లల్ని పంపడం కంటే మెరుగైన సదుపాయాలున్న ప్రభుత్వ బడుల్లో చేర్పించడం ఉత్తమం అనే కోణంలో ప్రచారం చేస్తున్నారు.

50 శాతం విద్యార్థులే లక్ష్యం! రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటులోనే ఎక్కువ మంది పిల్లలు ఉన్నారు. రాష్ట్రంలో మొత్తం 58,002 పాఠశాలలున్నాయి. వాటిల్లో 69.3 లక్షల మంది విద్యార్థులున్నారు. అయితే మొత్తం పాఠశాలల్లో 23.5 శాతం ప్రైవేటు కాగా.. వాటిలో అత్యధికంగా 51.4 శాతం మంది విద్యార్థులున్నారు. 76.5 శాతం ప్రభుత్వ పాఠశాలలున్నప్పటికీ, వాటిలో 48.6 శాతం మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు. దీంతో ప్రైవేటుతో సమానంగా అంటే కనీసం 50 శాతం విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో ఉండాలనే లక్ష్యంతో పాఠశాల విద్యాశాఖ 'బడి పిలుస్తోంది' కార్యక్రమం అమలు చేస్తోంది. ప్రస్తుతం 32.01 లక్షల విద్యార్థులుండగా, వచ్చే ఏడాది ఆ సంఖ్యను 35.21 లక్షలకు చేర్చే విధంగా పనిచేస్తోంది.

# సినిమా



## సిరివెన్నెల కామెంట్స్..

సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి ఒకానొక సందర్భంలో తన పాటల రచనపై చేసిన ఆత్మ విమర్శ, నిరంతర ఎదుగుదల పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తుంది. తన సుదీర్ఘ రచనా ప్రస్థానంలో "ఈ పాట ఇలా రాయకుండా ఉంటే బాగుండేది" అని తనకు అనిపించిన సందర్భాలు ఉన్నాయా అని అడిగిన ప్రశ్నకు ఆయన సూటిగా స్పందించారు. అనుభవం పెరుగుతున్న కొద్దీ తన భావాలు స్థిరపడుతున్నాయని, అప్పుడు గతంలో తాను తెలిసిగాని తెలియకగాని బాధ్యతారహితంగా వ్యవహరించి ఉంటానా అని వెనక్కి వెళ్లి చూసుకుంటానని ఆయన వివరించారు. ప్రేక్షకులు ఒక పాటను మెచ్చుకున్నప్పుడు, అది కేవలం కవి ప్రతిభకు మాత్రమే కాకుండా, వారి స్వంత అభిరుచికి ఇచ్చిన మన్నన అని సిరివెన్నెల స్పష్టం చేశారు. "మీరు మొట్టమొదట తెలుసుకోవాల్సింది మీరు ఎప్పుడు మెచ్చుకున్నా, మీరు ఎప్పుడు ఒక గౌరవాన్ని ఇచ్చినా అది మీ అభిరుచికి మీరు ఇచ్చిన మెప్పుదల" అని ఆయన అన్నారు. అభిరుచిని గుర్తించి, దానిని పెంచుకోగలగడమే ముఖ్యమని ఆయన భావించారు. తన రచనలు ప్రశంసలు అందుకోవడంతో పాటు, నిర్మాణాత్మక విమర్శలను కూడా ఆహ్వానించాలనే ఉద్దేశాన్ని తెలియజేశారు.ఒకానొక పాటలో "సెల్ ఫోన్ లో సొల్లు కారుస్తూ" అనే వాక్యం తనను చాలా చికాకు పెట్టిందని, అలాంటి వాక్యం ఉన్న పాట పెద్ద హిట్ కావడం విచిత్రమని ఆయన పేర్కొన్నారు. ఈ వాక్యంపై ఎవరూ తనను ప్రశ్నించకపోవడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "నీకేం పోయేకాలం రా ఇలా రాసావ్ అని అడగాలి కదా మీరు" అని ప్రేక్షకులను ఉద్దేశించి అన్నారు. తాను ఆ వాక్యాన్ని రాయకపోయినప్పటికీ, అలాంటి పదజాలం పట్ల సమాజంలో విమర్శ లేకపోవడం పట్ల ఆయన ఆవేదన చెందారు. ప్రాంతాలను బట్టి పదాలకు అర్థాలు మారుతాయని, ఒక ప్రాంతంలో సాధారణమైన పదం మరొక ప్రాంతంలో బూతుగా భావించబడవచ్చని ఆయన వివరించారు. తెలియకుండా జరిగే ఇలాంటి తప్పులు రచనా ప్రస్థానంలో ఉంటాయని ఆయన అంగీకరించారు.తన మొదటి రోజుల్లో రాసిన కొన్ని వాక్యాలు లేదా పాటలు సరిహద్దు దాటినట్లుగా అనిపించిన సందర్భాలు ఉన్నాయని సిరివెన్నెల వెల్లడించారు. అలాంటి ఒకటి రెండు పాటలు రాయకుండా ఉంటే బాగుండునని తనకు అనిపించిందని, అవి హిట్ కానందుకు తాను సంతోషపడలేదని అన్నారు. సందర్భం వచ్చినప్పుడు తాను స్వయంగా వాటిని వెల్లడించి, తనను తాను విమర్శించుకోవడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తన ఎదుగుదలకు స్వీయ విమర్శే మార్గమని ఆయన నమ్మారు. "నిన్ను నువ్వు పొగుడుకున్నట్టుగా ఎవరూ నిన్ను పొగడలేరు. నిన్ను నువ్వు విమర్శించినట్టుగా ఎవరూ నిన్ను విమర్శించలేరు. శత్రువు కూడా నిన్ను తిట్టలేదు" అనే సూత్రాన్ని ఆయన పంచుకున్నారు.



# ఈ పండ్లు ఆరోగ్యానికి ఒక సూపర్‌ఫుడ్!

ప్రకృతి మనకు ప్రసాదించిన ఎన్నో అద్భుతమైన పండ్లలో లసోరా ఒకటి. దీనిని తెలుగులో నక్కెర లేదా విరిగి పండు అని పిలుస్తారు. దీని శాస్త్రీయ నామం కార్డియా మైక్సా . పైన చూడటానికి చిన్నవిగా, లోపల జిగురుగా ఉండే ఈ పండ్లు సాధారణంగా వేసవి కాలంలో లభిస్తాయి. ఈ చిన్న పండులో దాగున్న ఆరోగ్య రహస్యాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. నక్కెర పండులో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఫైబర్, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. దీనిలోని ఔషధ గుణాలు బాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ల నుండి శరీరాన్ని కాపాడతాయి.

ఆరోగ్య ప్రయోజనాలు:

శ్వాసకోస వ్యాధుల నివారణ: ఉబ్బసం దీర్ఘకాలిక దగ్గు మరియు జలుబుతో బాధపడేవారికి ఈ పండు మేలు చేస్తుంది. ఇది ఊపిరితిత్తులలోని శ్లేష్మాన్ని తొలగించి, శ్వాస తీసుకోవడం సులభతరం చేస్తుంది.

కీళ్ల నొప్పులు, వాపులు: వృద్ధాప్యంలో వచ్చే కీళ్ల నొప్పులు తగ్గించడానికి నక్కెర పండును ఆయుర్వేదంలో వాడతారు. ఇది ఎముకల బలాన్ని పెంచడంలో కూడా తోడ్పడుతుంది.

కాలేయ రక్షణ: ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాలేయం పనితీరు మెరుగుపడుతుంది. శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపడానికి సహాయపడుతుంది.

జీర్ణక్రియ మెరుగుదల: దీనిలోని జిగురు పదార్థం మరియు ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తాయి. కడుపులో మంట, ఎసిడిటీ వంటి సమస్యలకు ఇది మంచి పరిష్కారం.

చర్మ వ్యాధులు: చర్మంపై వచ్చే అలర్జీలు, దురదలను తగ్గించడానికి ఈ పండు లోపలి గుజ్జును ఉపయోగిస్తారు.

నక్కెర పండును పచ్చడి రూపంలో లేదా ఎండబెట్టి వడియాలుగా కూడా చేసుకుంటారు. సీజనల్‌గా దొరికే ఇలాంటి దేశీ పండ్లను తినడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా



ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కాబట్టి, మీకు ఎక్కడైనా ఈ నక్కెర చెట్టు కనిపిస్తే, ఆ పండ్లను సేకరించి మీ ఆహారంలో భాగం చేసుకోండి.


# పచ్చ యాలకులు, నల్ల యాలకులు..

భారతీయ వంటకాల్లో మసాలా దినుసులకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అందులోనూ 'యాలకులు' అనగానే మనకు వెంటనే నోరూరించే స్వీట్లు, ఘుమఘుమలాడే బిర్యానీలు గుర్తుకు వస్తాయి. ఆహారానికి మంచి ఫ్లేవర్‌ను ఇవ్వడంలో యాలకులను మించిన సుగంధ ద్రవ్యం మరొకటి లేదు. అయితే యాలకుల్లో మనం ప్రధానంగా రెండు రకాలను చూస్తుంటాం. ఒకటి లేత ఆకుపచ్చ రంగులో ఉండే చిన్న యాలకులు మరొకటి నలుపు లేదా ముదురు గోధుమ రంగులో ఉండే పెద్ద యాలకులు ఈ రెండూ యాలకుల జాతికే చెందినప్పటికీ, వీటి రుచులు, గుణాలు ఆరోగ్య ప్రయోజనాల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. ఆ తేడాలు ఏమిటో ఇప్పుడు వివరంగా చూద్దాం.

రంగు పరిమాణంలో తేడాలు: పచ్చ యాలకులు పరిమాణంలో చాలా చిన్నవిగా, ఆకుపచ్చ రంగులో అందంగా ఉంటాయి. వీటి పైపొర చాలా పలుచగా ఉంటుంది, లోపల చిన్న చిన్న నల్లని గింజలు ఉంటాయి. నల్ల యాలకులు అలా కాదు, ఇవి పరిమాణంలో కాస్త పెద్దవిగా, లావుగా ఉంటాయి. ఇవి ముదురు గోధుమ రంగు లేదా నలుపు రంగులో ఉండి, చాలా గరుకైన మందపాటి పైపొరను కలిగి ఉంటాయి.

రుచి, సువాసనలో వ్యత్యాసం: పచ్చ యాలకుల రుచి కొద్దిగా తీపిగా ఉండి, ఘాటైన మనసుకు ఆహ్లాదాన్నిచ్చే సుగంధభరితమైన వాసనను వెదజల్లుతాయి. కానీ నల్ల యాలకులు కొంచెం ఘాటుగా, ఒక విధమైన పొగ వాసనతో కూడిన గాఢమైన సువాసనను కలిగి ఉంటాయి. వంటకాల్లో వీటి వాడకం ఎలా ఉంటుంది?: పచ్చ యాలకులను సాధారణంగా తీపి పదార్థాలలో (స్వీట్స్) ఎక్కువగా ఉపయోగిస్తారు. పాయసం, ఖీర్, హల్వా, రకరకాల మిఠాయిలు, అలాగే ప్రతిరోజూ తాగే టీ పాలలో మంచి ఫ్లేవర్ కోసం వీటిని వాడుతారు. ఇవి ఆహారానికి అద్భుతమైన సువాసనను,





కొద్దిపాటి తీపిని అందిస్తాయి. మరోవైపు నల్ల యాలకులను మసాలా వంటకాల్లో, ఘాటైన రుచి అవసరమైన కూరల్లో వాడుతారు. బిర్యానీ, పులావ్, దాల్ మఖానీ, నాన్-వెజ్ కూరలు గ్రేవీ కర్రీలలో వీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఇది వంటకాలకు చాలా విలక్షణమైన మసాలా రుచిని ఇస్తుంది.

ఆరోగ్య ప్రయోజనాలు ఔషధ గుణాలు: చిన్న యాలకులు (పచ్చ యాలకులు) జీర్ణక్రియను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తాయి. భోజనం తర్వాత వీటిని నమలడం వల్ల నోటి దుర్వాసన పోయి, ఇది ఒక మంచి న్యాచురల్ మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగపడుతుంది. జలుబు, వికారం నుండి ఉపశమనం కలిగించడంలో కూడా ఇవి సాయపడతాయి. ఇక పెద్ద యాలకుల (నల్ల యాలకులు) విషయానికి వస్తే, ఇవి కూడా జీర్ణ వ్యవస్థను చురుకుగా ఉంచుతాయి. ముఖ్యంగా వీటిలోని వేడి చేసే గుణాలు జలుబు, దగ్గు, గొంతు నొప్పి లేదా గొంతులో గరగర వంటి సమస్యల నుండి వేగంగా ఉపశమనం కలిగిస్తాయి. శ్వాసకోశ సమస్యలకు ఇవి చాలా మేలు చేస్తాయని ఆయుర్వేదం చెబుతోంది.

ధర, లభ్యతలో తేడా: పచ్చ యాలకుల సాగు ఉత్పత్తికి ప్రత్యేక వాతావరణం అవసరం. వాటి ఉత్పత్తి పరిమితంగా ఉంటుంది కాబట్టి, పచ్చ యాలకులు మార్కెట్లో ఎప్పుడూ కాస్త ఖరీదైనవిగానే ఉంటాయి. నల్ల యాలకులు వాటితో పోలిస్తే కొద్దిగా తక్కువ ధరకు లభిస్తాయి. కాబట్టి వీటిని గరం మసాలా ప్యాకెట్లలో విరివిగా ఉపయోగిస్తుంటారు.

ఈ రెండింటిలో ఏది ఉత్తమం?: నిజానికి, ఈ రెండు రకాల యాలకులకు వేర్వేరు ప్రత్యేకతలు, ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. తీపి వంటకాలకు పచ్చ యాలకులు ప్రాణం పోస్తే, మసాలా వంటకాలకు నల్ల యాలకులు రుచిని అమాంతం పెంచుతాయి. ఆరోగ్య పరంగా చూస్తే రెండూ అద్భుతమైనవే. కాబట్టి ఈ రెండింటినీ ఒకదానితో ఒకటి పోల్చలేము. మనం చేసుకునే వంటకాన్ని బట్టి వంటగదిలో ఈ రెండింటికీ సమప్రాధాన్యం ఇవ్వడం ఉత్తమం.

# పుచ్చకాయను కోసేటప్పుడు నురుగు వస్తే జాగ్రత్త..


పుచ్చకాయను 35లీజ నుండి 45లీజ మధ్య ఉండే తీవ్రమైన ఎండలో గంటల తరబడి ఉంచినప్పుడు, దాని లోపల ఉష్ణోగ్రత పెరిగి సహజంగా ఉండే ఈస్ట్‌లు ఉత్తేజితమవుతాయి. దీనివల్ల పండులోని చక్కెరలు పులిసిపోయి వాయువులు విడుదలవుతాయి. పుచ్చకాయను కోసినప్పుడు లేదా పండుపై పగుళ్ల నుండి నురుగు బయటకు వస్తుందంటే అది లోపల పూర్తిగా కుళ్ళిపోయిందని అర్థం. ఇలాంటి పండును తింటే తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, విరేచనాలు కిడ్నీ ఫెయిల్యూర్ వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తవచ్చు. రసాయనాలు, బ్యాక్టీరియా ముప్పు పుచ్చకాయలు వేగంగా పెరగడానికి లోపల ఎర్రగా కనిపించడానికి కొందరు నైట్రేట్ ఎరువులు లేదా 'ఎరిత్రోసిన్ డై' వంటి నిషేధిత రసాయనాలను వాడుతుంటారు. పుచ్చకాయను కోసినప్పుడు లోపల ముదురు పసుపు రంగు చారలు లేదా పెద్ద రంధ్రాలు కనిపిస్తే అవి రసాయనాల ప్రభావం అని గుర్తించాలి. అలాగే, నేలపై పెరిగే ఈ పండ్ల తొక్కపై సాల్మొనెల్లా లేదా ఇ. కోలి వంటి బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంది. పండును కోసే ముందు దానిని శుభ్రంగా కడగకపోతే, ఆ బ్యాక్టీరియా కత్తి ద్వారా లోపలి గుజ్జుకు చేరి మన శరీరాన్ని అనారోగ్యానికి గురిచేస్తుంది.

మార్కెట్లో పుచ్చకాయను కొనేటప్పుడు ఈ క్రింది జాగ్రత్తలు తప్పనిసరి:

ఎండలో ఉన్న పుచ్చకాయను తాకినప్పుడు అది వేడిగా ఉంటే కొనవద్దు. పండు ఎప్పుడూ బయటి వాతావరణం కంటే చల్లగా ఉండాలి.

పండును తట్టినప్పుడు మరీ గట్టిగా లేదా లోపల ఖాళీగా ఉన్నట్లు పటపటమని శబ్దం వస్తే అది లోపల కుళ్ళిపోవడానికి సిద్ధంగా ఉందని అర్థం.

పుచ్చకాయ తొక్కపై మెరుపు తగ్గి గోధుమ లేదా పసుపు రంగులోకి మారినా, కాండం దగ్గర జిగురుగా ఉన్నా అది పాడైపోయినట్లే.



కోయని పుచ్చకాయను గది ఉష్ణోగ్రతలో వారం రోజులు, కోసిన పండును ఫ్రిజ్‌లో 2-3 రోజులకు మించి ఉంచకూడదు. పుచ్చకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినప్పటికీ, దానిని ఎంచుకోవడంలో అజాగ్రత్తగా ఉంటే ప్రాణాలకే ప్రమాదం. ఎల్లప్పుడూ తాజాగా కోసిన, శుభ్రమైన పండ్లనే తీసుకోవడం శ్రేయస్కరం.

గమనిక: ఈ సమాచారం ఆరోగ్య నిపుణుల హెచ్చరికలు వైద్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.